# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త





## సెలవులో టిటిడి ఈఓ ధర్మారెడ్డి

### -రాష్ట్రం దాటివెళ్ళరాదని ఆదేశాలు



తిరుపతి, జూన్ 10ప్రభాతవార్తప్రతినిధి:
ముఖ్యమంత్రిగా రేపు చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేసిన తరువాత తిరుమలకు రావడానికి ముందు టిటిడిలో సంచలనం కలిగించింది. రాష్ట్రంలో వైసిపి అధికారం కోల్పోయి ప్రభుత్వం మారుతుండటంతో ఈ నేపథ్యంలో టిటిడి ఈఓ ఏవి ధర్మారెడ్డి సెలవు కోసం గత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. అయితే ఈయనకు సెలవు ఇవ్వలేదు. ఇప్పుడు చంద్రబాబు సిఎంగా బాధ్యతలు చేపట్టడానికి ముందు వారంరోజులు ధర్మారెడ్డి సెలవుపై వెళ్ళేందుకు ప్రభుత్వం అనుమతించింది. షరతులతో కూడిన సెలవు మంజూరుచేస్తూ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ సోమవారం సాయంత్రం ఉత్తర్వులిచ్చారు. మరీ చంద్రబాబు తిరుమలకు రాకముందు జరిగిన ఈ తతంగం నూతన ఈఓగా ఎవరికి అదృష్టం అనేది చూడాల్సిందే. వారంరోజులు సెలవులో రాష్ట్రం విడచివెళ్ళరాదని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

## సిఎం హోదాలో రేపు తిరుమలకు చంద్రబాబు రాక

### -గురువారం ఉదయం శ్రీవారి దర్శనమ్



తిరుమల, జూన్ 10ప్రభాతవార్తప్రతినిధి:
తెలుగుదేశం అధినేత నారాచంద్రబాబునాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత బుధవారం సాయంత్రం తిరుమ లకు వస్తున్నారు. తమ ఇష్టదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకోనున్నారు. రేపు సాయంత్రం కుటుంబంతో కలసి తిరుమలకు రానున్న చంద్రబాబు ఆ రాత్రికి ఇక్కడే బసచేస్తారు. గురువారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి శ్రీవారిని దర్శించుకోనున్నారు. చంద్రబాబు పర్యట నకు టిటిడి, జిల్లా అధికారులు ఒకింత ముందుచూపుతో వ్యవహరిస్తున్నారు.

## మాంబట్టు సెజ్ పరిశ్రమ వద్ద

# స్క్రాప్ దగ్ధం

- భారీఎత్తున ఎగసిన మంటలు
- చుట్టుపక్కల పొగమేఘాలతో ప్రజల భయం



తడ, జూన్ 10 ప్రభాతవార్త
తడ మండలం మాంబట్టు సెజ్ వద్ద ఒక పరిశ్రమ స్క్రాప్ తగలబడటంతో సోమవారం సాయంత్రం పెద్దఎత్తున మంటలు వ్యాపించాయి. దట్టమైన పొగ మేఘాలు అలముకున్నాయి. డంపింగ్‌యార్డు లాంటి ప్రదేశంలో ఈ స్క్రాప్‌ను నిల్వ చేసి ఉండగా ప్రమాదం జరిగింది. మండల పరిధిలోని సెజ్ రోడ్డు పక్కన కట్టవ గ్రామాన్ని ఆనుకొని మంటలు విరజిమ్మడంతో సమీప గ్రామాల ప్రజలు భయపడ్డారు. పరిశ్రమల నుంచి ఆ సమయానికి బయటకు వచ్చిన కార్మికులు కూడా బిత్తరపోయారు. ఈ ప్రమాదానికి కారణాలు తెలియరాలేదు. సూళ్లూరుపేట నుంచి అగ్నిమాపక యంత్రాలు వచ్చి మంటలను అదుపు చేస్తున్నాయి. దట్టమైన పొగలు మాత్రం తడ మండల గ్రామాలతో పాటు సమీపంలోని సూళ్లూరుపేట, వరదయ్యపాలెం దాకా కనిపించి ఏమి జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నామినేటెడ్ పదవులపై

# తెలుగుతమ్ముళ్ళ ఆశలు!

### -కూటమి పార్టీల్లో పోటాపోటీ



ప్రభాతవార్త-తిరుపతి:
అధికారంలో ఉన్నా...లేకున్నా పార్టీ కోసం ప్రాణాలకు త్యజించి....,అధినేతకు అండగా నిలబడిన తెలుగుతమ్ముళ్ళు ఇప్పుడు నామినేటెడ్ పదవులపై ఆశలు పెట్టుకున్నారు. ఈ పదవులు ఉమ్మడి చిత్తూరుజిల్లాతోబాటు తిరుపతి జిల్లాలోని నియోజకవర్గాల్లో ఉన్న నాయకులకు ఎవరికి దక్కుతాయనే సందిగ్ధత నెలకొంది. సై అంటే సై అనేలా ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సమయంలో, ఓట్ల లెక్కింపు సమయంలో అధికార వైసిపిని ఎదుర్కొనేలా ధీటుగా పనిచేశారు. అయితే ఈ ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేన పార్టీలు కలసి కూటమిగా ఏర్పడటం, ఆ మూడు పార్టీల నేతలు ఇప్పుడు నామినేటెడ్ పదవుల కోసం ప్రాకులాడటం తెలుగుతమ్ముళ్ళకు మింగుపడని విషయంగా మారింది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్న సందర్భాల్లోనూ పరిమితంగానే కొన్ని శాఖల నామినేటెడ్ పదవులు పార్టీ నాయకులతో భర్తీచేయడం జరిగింది. ఇందుకు భిన్నంగా 2019-24 మధ్య ఐదేళ్ళు రాష్ట్రంలో వైసిపి అధికారంలో ఉన్న ప్రభుత్వంలో కులాల వారీగా కార్పొరేషన్‌లు ఏర్పాటు చేయడం, వీటికి ఛైర్మన్‌లుగా, డైరెక్టర్ పదవులను వైసిపి నేతలు, కార్యకర్తలకు కట్టబెట్టారు. పూర్తిగా ఆ పార్టీ రాజకీయ ప్రయోజనాల కోసమే ఈ పదవులు సృష్టించి భర్తీ చేశారు. చివరకు హిందూ ధార్మికసంస్థ టిటిడిలో కూడా ధార్మికమండలి పేరుతో ప్రత్యేకంగా కమిటీ ఏర్పాటుచేసి వైసిపి అనుయాయులకు అందలం ఎక్కించారు. ఇంకా పలు శాఖలకు అదనపు నామినేటెడ్ పోస్టులు సృష్టించి భర్తీచేశారు. పార్టీకోసం పనిచేసిన ప్రతి ఒక్కరినీ సంతృప్తిపరచేలా పదవులు కట్టబెట్టినా ఆర్థికంగా లాభం చేకూర్చలేదనే ఆరోపణలు వినిపించాయి. ఇప్పుడు 2024 మేలో జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఇటీవల రాష్ట్రంలో టిడిపి కూటమి భారీ మెజార్టీతో గెలిచారు. ఇప్పుడు గత ఐదేళ్ళుగా పార్టీని నమ్ముకుని పనిచేసిన తెలుగుతమ్ముళ్ళు జిల్లాలో భారీ సంఖ్యలోనే ఉన్నారు. వీరంతా తుడ, గ్రంధాలయ ఛైర్మన్, టిటిడి ఛైర్మన్, పాలకమండలి సభ్యులు, తిరుపతి కోఆపరేటివ్ టౌన్‌బ్యాంకు, మార్కెట్ కమిటీలు, నెడ్‌క్యాప్, సింగల్‌విండోలు, జడ్పీపదవులు, ఇలా భారీగానే ఉన్నాయి. వీటిల్లో అత్యధికశాతం టిడిపి నేతలకే కట్టబెట్టాలని మెజార్టీ నాయకులు బహిరంగంగానే డిమాండ్ తెరపైకి తెస్తున్నారు. ఉమ్మడిజిల్లాలో 14 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను 12 టిడిపి గెలిచింది. తిరుపతి జిల్లాలో తిరుపతి తప్ప మిగిలనవన్నీ టిడిపి ఎమ్మెల్యేలే. తిరుపతిలో జనసేన పార్టీ ఎమ్మెల్యే గెలిచారు. ఈయనకు కూడా మంత్రి పదవి ఇవ్వకపోతే నామినేటెడ్ పదవి కట్టబెట్టే సూచనలు ఉన్నాయి. ఇప్పటికే నామినేటెడ్ పదవులకు అత్యధికశాతం మంది నేతలు రాజీనామాలు చేయలేదు. రెండు రోజుల్లో కొలువుదీరనున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం వైసిపికి చెందిన నామినేటెడ్ పదవుల్లోని వారందరినీ తొలగించి ,కూటమి పార్టీల నేతలకు ఇచ్చే అవకాశం ఉంది.

### తుడ, టిటిడి బోర్డుపై అందరి చూపు!:

*తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడ) పరిధిని గత వైసిపి ప్రభుత్వం విస్తరించి నగరి వరకు తీసుకెళ్ళింది. ఇటు యర్రావారిపాళెం వరకు విస్తరించింది. 2014లో అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం అప్పట్లో తిరుపతికి చెందిన నరసింహయాదవ్‌కు తుడ ఛైర్మన్‌గా నామినేటెడ్ పదవిని కట్టబెట్టింది. ఈ పదవిలో ఆయన పార్టీ నేతలకు కూడా కనీసం ఉపయోగపడకపోగా స్వలాభం చూసుకుని పార్టీని భ్రష్టుపట్టించాడని తెలుగుదేశం నేతలు ఆధారాలతో చంద్రబాబుకు ఫిర్యాదు చేశారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటుకానుండటంతో తుడ ఛైర్మన్ పదవితోబాటు టిటిడి పాలకమండలిలో పదవులకు చంద్రబాబు సొంత జిల్లాలో నేతలు పోటీ పడతున్నారు.*

# సిఎం ప్రమాణ స్వీకారం ప్రత్యక్ష ప్రసారాల వీక్షణకు ఏర్పాట్లు

### కలెక్టర్ సగిలి షన్మోహన్

### విజయవాడకు ఒక్కో నియోజకవర్గం నుంచి నాలుగు బస్సులు !

చిత్తూరు, జూన్ 10 ప్రభాతవార్త
రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు బుధవారం ప్రమాణస్వీకారం చేయనున్న నేపథ్యంలో ఈ కార్యక్రమ ం ప్రత్యక్ష ప్రసారాల వీక్షణకు ప్రత్యేక ఏర్పాట్లు పండగ వాతావరణంలో చేప ట్టాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లాలోని ప్రతి నియోజకవర్గంనుంచి ఔత్సాహికులైన ప్రజలు విజయవాడలో జరిగే ప్రమాణస్వీకారం సభకు వెళ్లేందుకు నాలుగు బస్సులు ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. సిఎం ప్రమా ణస్వీకార ఏర్పాట్లకు సంబంధించి సోమవారం కలెక్టర్ సగిలి షన్మో హన్ జిల్లా అధికారులు, ఆర్డీఓలు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడి ఒలు, తహాశీల్దార్లు, ఇతర అధికారులకు దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ సిఎం ప్రమాణస్వీకార మహోత్సవానికి విజ యవాడ సభకు ప్రజలను తీసుకెళ్లేందుకు సంబంధిత ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకుని తహాశీల్దార్లు, ఎంపిడిఒలు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి బస్సు కు ఓ నోడల్ అధికారిని ఏర్పాటుచేసి వారు ప్రజలతో పాటు బస్సులో బయలుదేరి బుధవారం ఉదయం విజయవాడలో సూచించిన పాయింట్ వద్దకు వెళ్లి అక్కడ బస్సులు నిలుపుదల చేసి ప్రజలను ప్రమాణస్వీకార సభకు తీసుకెళ్లాలన్నారు. అలాగే మంగళవారం సాయంత్రం నుంచి బుధవారం వరకు కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం, జిల్లా, నియోజకవర్గ, డివిజన్, మం డల ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ కాంతుల లైటింగ్ ఏర్పాటుతో పండగ వాతావరణం ఉండేలా చూడాలన్నారు. అలాగే సిఎం ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం ప్రజలు తిలకించేలా మండల స్థాయిలో మండల పరిషత్ మీటింగ్‌హాల్ లేదా కమ్యూనిటీ హాల్, నియోజకవర్గ స్థాయిలో ఏదైనా గురి ్తంచిన పెద్దహాలు లేదా కళ్యాణ మండపం లేదా మున్సిపల్ హాల్ తదితర ప్రాంతాల్లో ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజలు ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించేలా టివి, ఇంటర్నెట్ ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా స్థాయిలో ఈకార్యక్రమం చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో ఉదయం తొమ్మిది గంటలనుంచి ప్రారంభం అవుతుందన్నారు. ఈ సమావే శంలో జాయింట కలెక్టర్ శ్రీనివాసులు, డిఆర్ఓ పుల్లయ్య, డ్వామా పిడి రాజశేఖర్, డిఆర్‌డిఏ పిడి తులసి, జడ్పీసిఇఓ గ్లోరియా, మున్సిపల్ కమీషనర్ డా॥ అరుణ, డిపిఓ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యక్ష ప్రసార వీక్షణ ఏర్పాటు

### -కలెక్టర్ ప్రవీణ్ కుమార్



తిరుపతి కార్పొరేషన్, జూన్ 10, ప్రభాతవార్త
రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఈ నెల 12న ప్రమాణ స్వీ కారం చేయనున్న నేపథ్యంలో తిరుపతి జిల్లాలోని ప్రతి నియోజకవర్గం నుండి ఔత్సాహికులైన ప్రజలను నియోజకవర్గానికి నాలుగు బస్సుల ఏర్పాటుతో సదరు ప్రమాణ స్వీకార మహోత్సవ విజయవాడ సభకు మొబిలైజ్ చేయాలని, ప్రత్యేక్ష ప్రసార వీక్షణకు పండుగ వాతావరణంలో ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశమై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార మహోత్సవానికి చేపట్టాల్సిన పలు అంశాలపై ప్రభుత్వ ఆదేశాల మేరకు సమీక్షించి ఆర్డిఓలు, డివిజన్, నియోజకవర్గ, మున్సిపల్, మండల తహశీల్దార్, ఎంపిడిఓ, మున్సిపల్ కమిషనర్, తదితర అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు జూన్ 12న ప్రమాణ స్వీకారం చేయనున్న మండల తహశీల్దార్, ఎంపి డిఓలు బాధ్యతగా సంబంధిత ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుని పంపాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి బస్‌కు ఒక నోడల్ అధికారి ఏర్పాటుతో బాధ్యతగా వారిని రేపు మం గళవారం ఉదయం తీసుకుని బయలు దేరి సాయంత్రం 5 గంటలకు సూచిం చిన ట్రాన్సిట్ పాయింట్ వద్ద వెళ్లాలని రాత్రి బస ఏర్పాటు ఉంటుందని, అనం తరం మరుసటి దినం ఉదయం బుధవారం జూన్ 12న ఆంధ్రప్రదేశ్ సిఎం ప్రమాణ స్వీకార సభా ప్రాంగణానికి వారిని తీసుకువెళ్లి అనంతరం జాగ్రత్తగా వారిని తిరిగి తీసుకురావాల్సి ఉంటుందని తెలిపారు. బస్సుకు ఫ్లెక్సీ ఏర్పాటు ఉండాలని తెలిపారు. నేటి సోమవారం సాయంత్రం నుండి జూన్ 12 వరకు కలెక్టరేట్, ఎస్పి కార్యాలయాలు, జిల్లా, నియోజకవర్గ, డివిజనల్, మండల ప్రభుత్వ కార్యాలయాలు అన్ని విద్యుత్ కాంతుల లైటింగ్ ఏర్పాటుతో పండుగ వాతావరణం ఉండాలని తెలిపారు. జిల్లా స్థాయిలో కార్యక్రమం కచ్చపి ఆడిటోరియం నందు ఏర్పాటు ఉంటుందని తెలిపారు. ఎ ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, పిడిలు డ్వామా శ్రీనివాస ప్రసాద్, డిఆర్‌డిఏ, ప్రభావతి, మెప్మా రాధమ్మ, డిపూటీ సిఈఓ ఆదిశేషారెడ్డి, డిఎల్డిఓ సుశీల దేవి, డిటి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్‌ను ఢీకొని ఒకరు

# ఎస్‌ఐ వాహనం ఢీకొని మరొకరు మృతి

### వాంపల్లి వద్ద విషాదం





మృతి చెందిన మంగయ్య, స్వప్న  స్వప్నఫైల్‌పోటో

శ్రీకాళహస్తిరూరల్, జూన్ 10 ప్రభాతవార్త
శ్రీకాళహస్తి మండలంలోని ఏర్పేడు-వెంకటగిరి రహదారిలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం సంఘటనలో ఇద్దరు మృతి చెందారు. ఈ సంఘటన విషాదాంతంగా మారింది. వివరాలు రూరల్ పోలీసు సిఐ అజయ్‌కుమార్ అందించిన సమాచారం మేరకు ఇలా ఉన్నాయి. రోడ్డు పక్కన కల్వర్టు గోడను ఢీకొని ఒకరు మృతి చెందగా అక్కడ ప్రమాదం జరిగిందని తెలిసి చూడటానికి వెళుతున్న వారిలో ఒకరిని ఎస్‌ఐ వాహనం ఢీకొనటంతో మరొకరు మృతి చెందిన సంఘటన విషాదం నింపింది. వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తి మండలంలోని ఏర్పేడు-వెంకటగిరి రహదారిలో వాంపల్లి సమీపంలో ఆదివారం రాత్రి ఓ ప్రమాదం సంభవించింది. వివరాలను పరిశీలిస్తే శ్రీకాళహస్తి మండలం సూరావారి పల్లికి చెందిన మంగయ్య(50 గుర్రం చెంచుబాబు (37)లు కారులో ఏర్పేడునుంచి తమస్వగ్రామానికి వెళుతున్నారు. వేగంగా వెళుతున్న కారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న కల్వర్టును ఢీకొంది. కారుల్లోని మొదటి సీటులో డ్రైవర్ పక్కన కూర్చొన మంగయ్య (50) అక్కడికక్కడే మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారాన్ని బట్టి తెలుస్తుందని సిఐ వివరించారు. అదే సమయంలో వెంకటగిరినుంచి తిరుపతి వైపు వెళుతున్న కారులో తిరుపతి భవాని నగర్‌కు చెందిన భార్యభర్తలు కిరణ్‌కుమార్,స్వప్నలు రోడ్డు మీద జరిగిన ప్రమాదంలో మృతి చెందిన సంఘటన స్థలాన్ని పరిశీలిస్తుండగా రోడ్డు ఎడమ వైపు నుంచి రోడ్డు దాటుతుండగా అటుగా వెళుతున్న ఏర్పేడు ఎస్‌ఐ జిలానికి సంబంధించిన వాహనం భార్యభర్తలను ఢీకొంది. ఈ ప్రమాదంలో ఎస్‌ఐ జిలాని అంబులెన్స్ కోసం ప్రయత్నించారు. కానీ అంబులెన్స్ అందుబాటులో లేన్నట్లు సమాచారం. అయితే సమయస్ఫూర్తితో ఎస్‌ఐ వెంటనే మరో కారులో వెంకటగిరికి తరలించారు. అప్పటికే స్వప్న (45) మృతి చెందినట్లు ధృవీకరించినట్లు వివరించారు. అక్కడే స్వప్న మృతదేహానికి పోస్టు మార్టం జరిగినట్లు వివరించారు. మృతి చెందిన స్వప్న భర్త కిరణ్‌కుమార్ వృత్తిరీత్యా న్యాయవాది అని తెలిసింది. మానవత్వంతో ప్రమాదాన్ని పరిశీలించటానికి ఆగిన స్వప్న మృతి చెందటం పట్ల ఆ కుటుంబంలో విషాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదానికి సంబంధించిన రెండు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ అజయ్‌కుమార్ వివరించారు.

## గ్రామాల్లో ప్రబలుతున్న విషజ్వరాలు

### ప్రవేట్ ఆసుపత్రుల చుట్టుపరుగులు తీస్తున్న ప్రజలు ...



దొరవారిసత్రం జూన్ 10 ప్రభాతవార్త;
మండలంలోని వెదురుపట్టు,వేణుంబాక,నేలపట్టు,కల్లూరు,కటువపల్లి,శ్రీదనమల్లి తదితర గ్రామాల్లో విషజ్వరాలు ప్రబలి ప్రజలు అవస్థలు పడుతున్న సంబందిత వైద్యఆరోగ్యశాఖాదికారులు మాత్రం పట్టించుకోవడంలేదని గ్రామీణ ప్రజలు ఆరోపిస్తున్నారు.నైరుతి రుతుపవనాల ప్రభావంతో గతవారం రోజుల నుండి వరుసగా కురుస్తున్న వర్షాలకు గ్రామాల్లో పారిశుద్ద్యం లోపించడం వల్లన దోమలు వృద్ధిచెంది విషజ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయని వాపోతున్నారు.జ్వరం వచ్చిన వారికి కాళ్ళుపట్టుకుపోవడం,వాంతులు,వొళ్ళునెప్పులు విపరీతంగా ఉండటంతో నాయుడుపేట,సూళ్ళూరుపేట ప్రవేటు ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. ప్రవేటు వైద్యశాలలో రక్తపరీక్షల పేర్లుతో వేలకువేలు వసూళ్ళు చేస్తున్నారే తప్ప జ్వరాలు మాత్రం తగ్గడంలేదని ఆవేదన వ్యక్ ్తం చేస్తున్నారు.గ్రామాల్లో ఏ కుటుంబంలో సూచిన జ్వరపీడితలే కనపడుతున్నారు.ఇంతజరుగుతున్న సంబందిత పంచాయితీ పాలకులుగానీ,వైద్యఆరోగ్యశాఖాదికారులుగాని అటువైపు కన్నెత్తి సూచిన దఖలాలు లేవన్నారు.ఇప్పటికైనా జిల్లాఉన్నతాదికారులు స్పందించి గ్రామాల్లో విషజ్వరాలు నియంత్రించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామీణ ప్రజలు కోరుతున్నారు.

## 14న గోవిందరాజుని పుష్పయాగం



తిరుపతి, జూన్ 10ప్రభాతవార్త:
తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో ఈనెల 14వతేదీ శుక్రవారం సాయంత్రం పుష్ప యాగమహోత్సవం జరగనుంది. ఇందుకు 13వతేదీ గురువారం సాయంత్రం అంకురార్పణ చేపట్ట నున్నారు. 14న ఉదయం 9.30గంటల నుండి 11గంటల వరకు శ్రీదేవిభూదేవి సమేత గోవిందరాజస్వామి ఉత్సవర్లకు స్నపన తిరుమం జనం శాస్త్రోక్తంగా అర్చకులు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 1గంట నుండి సాయంత్రం 4గంటల వరకు పుష్పయాగమహోత్సవం జరగనుంది. ఇందుకు ఆలయ అధికారులు, టిటిడి ఉద్యానవన విభాగం అన్ని ఏర్పాట్లు చేపడుతోంది.

# ప్రోటోకాల్‌పై ఇంత నిర్లక్ష్యమా?

### దేవస్థానం దూకుడుతో నష్టాలు


శ్రీ బంగారమ్మ దేవాలయము
జాతర మహోత్సవ ఆహ్వానము
జాతర కార్యక్రమములు

ఎంఎల్‌ఏ పేరు లేకుండా ఇఓ పేరుతో జారి అయిన కరపత్రం

శ్రీకాళహస్తి, జూన్ 10 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయ అధికారులు తెలిసో? తెలియకో? ప్రోటోకాల్ విషయంగా నిర్లక్ష్యం చేస్తున్నారు.దాంతో దేవస్థానం ఖజానాకు ఎంతో కొంత నష్టం వాటి ల్లుతుంది. ప్రజల్లో చర్చనీయాంశంగా మారుతున్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలల్లో 2023లో ఎంపి ఫోటో లేకుండా ఆహ్వాన పత్రికలు,సాంస్కృతిక కార్యక్ర మాలు పుస్తకాలు ముద్రించి తరువాత తప్పిదం తెలుసుకొని నాలుక కరచుకొని మొదట ముద్రించిన పుస్తకాలను డస్ట్‌బిన్‌లో వేసి కొత్తగా ముద్రించినారు. ఈ ఏడాది 2024 మళ్ళీ అదే తంతును అమలు చేసారు. శివరాత్రి ఆహ్వాన పత్రికల ముద్రణలో ప్రోటోకాల్‌మేరకు ఎంఎల్‌సి ఫోటోను ముద్రించకుండా పుస్తకాలు సిద్ధం చేసారు. విమర్శలు రావటంతో మళ్ళీ ముద్రించారు. ఎందుకో దేవస్థానం అధికారులు ప్రోటోకాల్ పాటించటంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.దాంతో శివయ్య ఖజానాకు గండి పడుతుంది.

**ప్రస్తుతం ఎంఎల్‌ఏ పేరు లేకుండా కరపత్రాలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ఆలయాల్లో జరిగే ఉత్సవాల సందర్భంగా ఆహ్వాన పత్రికలు గోడపత్రికలు ముద్రించటం ఆనవాయితి.ఈ నేపధ్యంలో ఈ నెల 11 నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న బంగారమ్మ ఆలయంలో జాతర మహోత్సవాలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన కార్యక్రమాల కరపత్రాలను ముద్రించారు.అయితే ఇందులో ఒక్క ఇఓ పేరుతో మాత్రమే ముద్రించారు.గత నెల 13న ఎన్నికలు జరిగాయి.ఈ నెల 4న ఓట్లలెక్కింపు జరిగింది. శాసనసభ్యుడుగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి గెలిచారు. తరువాత ఆలయంలో పరిచయ సమావేశం ఽకూడా నిర్వహించారు. సోమవారం కరపత్రాలను పంపిణికి దేవస్థానం చర్యలు తీసుకుంది.కానీ అందులో శాసనసభ్యుని పేరు లేకపోవటంతో పార్టీ వర్గాలు 'అవాక్కాయ్యాయి'. ఇదేమి చొద్యమంటూ నాలుకరుచుకుంటున్నాయి. పరిపాలనలో దేవస్థానం అధికారుల నిర్లక్ష్యం, జవాబుదారి తనం లేకపోవటం అడుగడుగునా ప్రస్ఫూటమౌతుంది. మరి దీనిని శాసనసభ్యుడు ఎలా చక్కదిద్దుతారో ఏమో?

## శాంతిభద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలి - డిఎస్పీ విష్ణు రఘువీర్



వి.కోట, జూన్ 10 ప్రభాతవార్త

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పలమనేరు డిఎస్పీ విష్ణు రఘువీర్ సూచించారు. సోమవారం ఆయన వి.కోట పోలీస్‌స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ కేసులకు చెందిన రికార్డులు పరిశీలించారు. ఈసందర్భంగా పోలీసు అధికారులతో మాట్లాడుతూ రాజకీయ పార్టీల కవ్వింపు, రెచ్చగొట్టే చర్యలను ఉపేక్షించరాదన్నారు. ఎవరైనా అల్లర్లు, గొడవలు సృష్టిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐ లి ంగప్ప, ఎస్సై బాబు పాల్గొన్నారు.

## ఛైర్మన్ పదవికి నాగరాజరెడ్డి రాజీనామా



బోయకొండ(చౌడేపల్లి), జూన్ 10 ప్రభాతవార్త

శక్తిక్షేత్రం బోయకొండ ఛైర్మన్ పదవికి నాగరాజరెడ్డి రాజీనామా చేసారు. సోమవారం ఈ మేరకు ఆయన తన రాజీనామా పత్రాన్ని ఇఓ చంద్రమౌళికి అందించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా పరాజయం పొందిన నేపథ్యంలో నైతిక విలువలు పాటించి రాజీనామా చేస్తున్నట్లు ఆయన నాగరాజరెడ్డి తెలిపారు. కాగా ఆయన 2023 అక్టోబర్ 16న బోయకొండ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు.

## చంద్రబాబు ప్రమాణస్వీకారానికి 24 బస్సులు ఏర్పాటు

కుప్పం, జూన్ 10 ప్రభాతవార్త

తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి ప్రమాణస్వీకార కార్యక్రమానికి వెళ్లే తెదేపా కార్యకర్తలు, నేతల సౌకర్యార్థం పార్టీ తరపున ఇరవై నాలుగు బస్సులను ఏర్పాటుచేసినట్లు సలహాదారు నరేష్ చారి తెలిపారు. కుప్పం మున్సిపల్ పరిధిలో ఉన్న వారికి నాలుగు బస్సులు, మిగతా మండలాలకు కలిపి సుమారు ఇరవై బస్సులు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈ బస్సులన్నీ మంగళవారం ఆయా మండలాలనుంచి గన్నవరంకు బయలుదేరనున్నాయి.

## అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు



చౌడేపల్లి, జూన్ 10 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన గురువికాస్(22)కు అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. స్థానిక చాకలివీధికి చెందిన మహేంద్ర కుమారుడు గురువికాస్(బన్ని) కుటుంబ పనుల నిమిత్తం తిరుపతికి వెళ్ళి టూవీలర్‌పై తిరిగి వస్తుండగా పాకాల మండలం పెరు మాగుల గుడిపల్లి వద్ద ఎదురుగా వస్తున్న సుమో ఢీకొన్నది. ఈప్రమాదంలో యువ కుడు అక్కడిక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పీలేరు ప్రభుత్వా సుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. గురువికాస్‌కు పట్టణంలో మంచి పేరుండటంతో అతని మరణవార్త వినగానే పట్టణంలో విషాదఛాయలు అలుముకొన్నాయి. కుటుంబ సభ్యుల రోధన చూపరులను సైతం కంటతడి పెట్టించింది.

## నారావారి ఆశీస్సులతో ఆలయాలకు మహర్దశ : ఎస్కేఆర్



చౌడేపల్లి, జూన్ 10 ప్రభాతవార్త

రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో పుంగనూరు నియోజక వర్గంలోని ఆలయాలకు మహర్ధశ పట్టనున్నదని పురాతన దేవాలయాలయ పునర్నిర్మాణదాత, బోయకొండ మాజీ ఛేర్మన్ ఎస్.కె.వెంకట్రమణారెడ్డి అన్నారు. సోమవారం ఆయన పట్టణంలోని అభీష్టధ మృత్యుంజయేశ్వరస్వామి, షిర్డీసాయిబాబా, వేణుగోపాలస్వామి, చౌడేశ్వరీదేవి, కమలాంజనేయస్వామి ఆలయాలను సందర్శించారు. గతంలో తాను తలపెట్టిన ఆలయాల పనులను పూర్తి చేస్తానన్నారు. మృత్యుంజయేశ్వరస్వామి ఆలయంలో ప్రసన్న పార్వతీదేవికి ఎదురుగా అద్దాల మేడ, వేణుగోపాలస్వామి, చౌడేశ్వరీ ఆలయాల్లో గాలిగోపురాలకు కళశ స్థాపన వంటి కార్యక్రమాలు పూర్తి చేస్తానన్నారు. అదే విధంగా బాబా ఆలయం పక్కనే పట్టణ బ్రాహ్మణసంఘం కోరిక మేరకు శంకరమఠం నిర్మాణానికి సహక రిస్తానన్నారు. తేదేపా నాయకులు జల్లి మనోహర్, ఏటవాకిలి సోమశేఖర్‌రెడ్డి, నాగభూషణాచారి, బ్రా హ్మణసంఘం నాయకులు సత్యనారాయణశర్మ,బాబు, సుబ్రమణ్యంశర్మ, రఘుస్వామి తేదేపా నాయకులు పాల్గొన్నారు.

## విజయవాడకు తరలిన తెలుగు తమ్ముళ్లు





కుప్పం, జూన్ 10 ప్రభాతవార్త

తెదేపా అధినేత చంద్రబాబునాయుడు ఈనెల 12న ముఖ్యమంత్రిగా ప్రమాణసీ ్వకారం చేయనున్న విషయం విదితమే. ఈ ప్రమాణస్వీకార వేడుకల్లో పాల్గొనేందుకు కుప్పం నుంచి తెలుగు తమ్ముళ్లు పలువురు బస్సు, రైళ్లు, కార్ల ద్వారా విజయవాడకు బయలుదేరారు. కాగా మంగళవారం మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో చంద్రబాబునాయుడు కుప్పం నియోజకవర్గ యూనిట్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిసింది. మంగళవారం నాడు సైతం కుప్పం నుంచి అధిక సంఖ్యలో నేతలు, కార్యకర్తలు విజయవాడకు తరలివెళ్లనున్నారు.

## రాష్ట్ర స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు





చిత్తూరురూరల్, జూన్ 10 ప్రభాతవార్త:

రాష్ట్ర స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడిగా శరత్‌బాబు, రాష్ట్ర అధ్యక్షుడిగా చింతల సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా పూతలపట్టు నరోత్తమరెడ్డిలను తిరుపతిలోని ఓ పాఠశాల నందు నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అలాగే వీరితో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శివశంకరయ్య, వేణుగోపాల్‌రెడ్డి, శివశంకర్, డేవిడ్‌పాల్,కార్యదర్శులుగా జయనంద్, రాజశేఖర్, నాగన్న, శ్రీహరినాధ్, నాగరాజరెడ్డి, సహ అధ్యక్షులుగాగోవిందనాయుడు, కార్యనిర్వాహక అధ్యక్షులుగా శౌరిరాయులు, కార్యనిర్వాహక కార్యదర్శిగా మదన్‌మోహన్, మహిళా ప్రతినిధిగా బి.సుజాతలను ఎంపిక చేసారు.

**నూతన ప్రభుత్వానికి ఎస్ఎఎ కమిటీ వినతి:**

నూతన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలుపుతూ సిపిఎస్ రద్దు, కరువు భత్యం బకాయిలు, సమాంతర తెలుగుమాధ్యమం, 3,4,5 తరగతుల విలీన ఉపసంహరణ, +1,+2లలో పదోన్నతులు, ఖాళీల పదోన్నతులు, జీరోసర్వీస్‌తో బదిలీలు చేపట్టాలని రాష్ట్ర ఎస్ఎఎ నూతన కమిటీ సభ్యులు ప్రభుత్వానికి వినతి చేసారు.

## 16 నుంచి టి.పుత్తూరు కోదండరాముని బ్రహ్మోత్సవాలు

తవణంపల్లె, జూన్ 10 ప్రభాతవార్త:

మండలంలోని టి.పుత్తూరు గ్రామంలో వెలసిన శ్రీకోదండరాముల వారి దేవస్థానంలో ఈనెల 16 నుండి 30 వరకు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్నట్లు ఆలయ ధర్మకర్త పి.సిద్దేశ్వరరెడ్డి తెలిపారు. ఆలయంలో ప్రతి ఏటా ఆలయంలో 15 రోజులు పాటు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతుంటాయి. ఇందులో భాగంగా ఈనెల 16న అంకురార్పణ 17న ధ్వజారోహణం, హంసవాహనసేవతో ప్రారంభమయ్యే నవరాత్రి ఉత్సవాలు 25న జరిగే వసంతోత్సవం, చక్రస్నానం, ధ్వజావరోహణం కార్యక్రమంతో ముగుస్తాయని తెలిపారు.

## మోడల్ స్కూల్‌లో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తులు

శాంతిపురం, జూన్ 10 ప్రభాతవార్త :

మండలంలోని ఎపి మోడల్ స్కూల్‌లో 2024-25విద్యా సం॥కు గాను 7,8,9 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ లత తెలిపారు. 7వతరగతిలో 6, 8వ తరగతిలో 6, 9వ తరగతిలో 1సీటు ఖాళీగా ఉందన్నారు. ఆసక్తిగల వారు ఈనెల 15వతేది లోగా దరఖాస్తు చేసుకోవాలని వివరాలకు పాఠశాల పనివేళల్లో సంప్రదించాలని కోరారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## బాలయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిత్తూరు ఎంపి



చిత్తూరురూరల్, జూన్ 10 ప్రభాతవార్త:

టిడిపి హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలక్రిష్ణకు చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు జన్మదిన శుభాకాంక్షలను ఓ ప్రకటనలో తెలిపారు. జసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ఛైర్మెన్‌గా, కళాసేవ, ప్రజాసేవ, సామాజిక సేవా కార్యక్రమాలతో ఆశేష అభిమానుల ఆదరణ చూరగొంటున్న బాలక్రిష్ణ ఎనలేని కీర్తి సంపదలతో నిండు నూరేళ్ల వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్న దగ్గుమళ్ల ప్రసాదరావు పేర్కొన్నారు.

## చిత్తూరులో బాలయ్య జన్మదిన వేడుకలు



చిత్తూరురూరల్, జూన్ 10 ప్రభాతవార్త:

చిత్తూరునగరం, ఎన్టీఆర్ విగ్రహం ఆవరణలో హిందూపురం శాసనసభ్యులు, సినీ హీరో నందమూరి బాలక్రిష్ణ జన్మదిన వేడుకలను చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా భారీ స్థాయిలో కేక్‌ను ఏర్పాటుచేసి కట్ చేసి అందరికీ పంచిపెట్టిననంతరం అన్నదానం చేసారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు సిఆర్ రాజన్, చంద్రప్రకాష్, గురజాల చెన్నకేశవులనాయుడు, గురజాల జీవన్, బాలాజీ నాయుడు, వసంత్‌కుమార్, ఈశ్వరబాబు, గోళ్ల హేమాద్రినాయుడు, ఓయం రాందాసులతో పాటు మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారికి మొక్కులు తీర్చుకున్న దేశం సీనియర్‌నేత



చిత్తూరురూరల్, జూన్ 10 ప్రభాతవార్త:

శ్రీ కాణిపాక వరసిద్ది వినాయకస్వామి వారిని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్ సోమవారం ఉదయం దర్శించుకొని తలనీలాలు సమర్పించి తమ మ్రొక్కులను తీర్చుకున్నారు. చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఆంధ్రరాష్ట్రం దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందాలని, అలాగే రాష్ట్రం అభివృద్ది పధంలో ముందుకెళ్లాలని స్వామివారిని వేడుకొన్నట్లు ఆయన పేర్కొన్నారు. స్వామివారిని దర్శించుకొన్నవారిలో మోహన్‌రాజ్‌తో పాటు నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు మంజూస్, కిషోర్, గోవిందరాజులు వున్నారు.

## చిన్నబంగారునత్తంలో వ్యక్తి ఉన్మాద చర్యలు .. గ్రామస్తులచే దేహశుద్ధి

కుప్పంరూరల్, జూన్ 10 ప్రభాతవార్త

మండలంలోని పెద్దబంగారునత్తం పంచాయతీ చిన్నబంగారునత్తం గ్రామంలో సోమవారం రామస్వామి అనే వ్యక్తి ఉన్మాదిలా వ్యవహరించాడు. ఓ మారణాయుధాన్ని చేతపట్టుకుని పలువురు గ్రామస్తులపై దాడికి దిగాడు. ఇది గమనించిన గ్రామస్తులు అతన్ని అదుపులో తీసుకుని దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులు అతన్ని చికిత్స నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించారు.

## ఘనంగా నటుడు బాలకృష్ణ జన్మదిన వేడుకలు



రామకుప్పం, జూన్ 10 ప్రభాతవార్త

సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను రామకుప్పంలో దేశం శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆటో సర్కిల్‌లో కేక్ కట్ చేసి పంచారు. ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు పంచారు. స్థానిక శ్రీ సుబ్రమణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఆనందరెడ్డి, రాష్ట్ర నేతలు మునస్వామి, పత్ర నారాయణ, రామూర్తి, గంట్లప్ప గౌడు, జయశంకర్, బిజెపి రాజసింహ, జనసేన హరీష్, బాలరాజు, సుబ్రి, వెంకటరమణ,అవినాష్, సతీష్, మంజునాథ్, సురేష్, ఆదిల్, అమర్ పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు : పిడి



బాలాయపల్లి, జూన్ 10, ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని ఆ పథకం పిడి శ్రీనివాస ప్రసాధ్ హెచ్చరించారు. బాలాయపల్లి గ్రామ పంచాయితీలో జరుగుతున్న పార్కులేషన్ ట్యాంక్ పనిని విజిట్ చేయడం జరిగింది. ఉపాధి హామీ పథకం పనులను నిబంధన ప్రకారం చేయాలని తెలిపారు. కూలీలతో మాట్లాడుతూ 300 రూపాయిలు కూలి వచ్చే విధంగా పనిచేయాలి, నాణ్యతా పరిమాణాలు కరెక్ట్‌గా ఉండాలి, సకాలంలో పనికి వచ్చి లబ్ధి పొందాలని తెలియజేసారు. పనిచాలా ఉపయోగకరంగా నీరు నిల్వ ఉండడం నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. అదే విధంగా గ్రామ పంచాయితీ స్థాయిలో ఉన్న రిజిస్టర్లు కూడా తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పనిని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఏపివో ఎస్. మృత్యుంజయరావు, ఈసీ కరుణాకర్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు, బీఎఫ్‌లు, ఉపాధి సిబ్బంది హాజరైయ్యారు.

## జెవివి సేవలు అభినందనీయం



గూడూరు, జూన్ 10, ప్రభాతవార్త

జనవిజ్ఞాన వేదిక గూడూరు వారి ఆధ్వర్యంలో గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిరుపేద గర్భిణీ స్త్రీలకు ముఖ్య అతిధిగా వచ్చిన హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా చేతుల మీదుగా పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ షరీనా మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి దాతగా వ్యవహరించిన జనవిజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు వాకాటి రామ్మోహన్ సేవలను కొనియాడారు. వారు భవిష్యత్‌తో ఇంకా మరెన్నో కార్యక్రమాలు చేయాలని పేర్కొన్నారు. జనవిజ్ఞాన వేదిక ముఖ్యంగా మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుందని తెలిపారు. గూడూరు జెవివి సభ్యులందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వాకాటి రామమోహన్, నాగరాజు, సుబ్బారావు, రాధయ్య, ప్రభాకర్, శ్రీనివాసాచారి, కటకం శ్రీనివాసులు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం ప్రమాణస్వీకారానికి భారీగా మహిళల తరలింపు

బాలాయపల్లి, జూన్ 10, ప్రభాతవార్త

ఈ నెల 12వ తేది ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా వెంకటగిరి నియోజకవర్గం నుండి భారీగా పొదుపు సంఘాల మహిళలను తరలించనున్నారు. మండలానికి నాలుగు బస్సులు ఏర్పాటు చేసినట్లు ఏపిఎం శ్రీనివాసులు తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలం నుండి 11వ తేది రాత్రి సిఎం సభకు బయలుదేరేందుకు ఏర్పాటు చేస్తున్నారు. మండలానికి నాలుగు బస్సులు ప్రమాణస్వీకారంకు తరలించేందుకు రంగం సిద్ధం చేశారు. ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో నియోజకవర్గం నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్ళనున్నారు.

## మోడీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా స్వీట్లు పంపిణీ



వెంకటగిరి టౌన్, జూన్ 10, ప్రభాతవార్త

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడవ సారి సిఎంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పట్టణంలో బిజేపి నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు. బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీవిత కాలం పిఎంగా ఉంటారని బబిజేపి నేత టీటీ మణి తెలిపారు. బిజేపి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు బద్రి మల్లికార్జున, షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి, ఎన్డీఏ కూటమి విజయోత్సవ సంబరాలు



గూడూరు, జూన్ 10, ప్రభాతవార్త

బిజేపి రాష్ట్ర ఎలక్ట్రికల్ కో కన్వీనర్ గాలి ప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో గూడూరు రూరల్ మండలంలోని పోటిపాలెం గ్రామంలో బిజేపి, ఎన్డీఏ కూటమి విజయోత్సవ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. పార్టీ జెండాను ఆవిష్కరించి, టపాసులు కాల్చి నాయకులకు స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా బిజేపి నాయకులు గాలి ప్రకాష్ నాయుడు మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి నరేంద్ర మోడీ బిజేపి జెండా ఎగరవేశారని, ఎన్డీఏ కూటమి వల్ల దేశం తద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ఇంతటి ఘన విజయాన్ని అందించిన ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి అన్నం రెడ్డి కిరణ్ రెడ్డి, గూడూరు పట్టణం అధ్యక్షుడు, అరికట్ల పద్మయ్య నాయుడు, తిరుపతి జిల్లా ఎలక్ట్రికల్ కో కన్వీనర్ రేనంగి రవి, ఎస్ఏం భాష, గూడూరు బిజేపి కిసాన్ మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి గుంటపూడి మధు, టిడిపి నాయకులు మన్నారపు నరేష్ యాదవ్, సంపత్ రెడ్డి, వెంపులూరి సుధాకర్, యెద్దల శ్రీనివారెడ్డి, గుంటపూడి సుమన్, పల్లం శ్రీనివాస్ జనసేన కోటేశ్వర్ రావు, తిరునమల్లి వెంకటేశ్వర్లు, గిద్దలూరు వెంకయ్య, బల్లి సుధాకర్, అల్లం చంద్రయ్య, అల్లం రమణయ్య, గుంటపూడి మోహన్, గుంటపూడి శ్రీను, బండి పాపయ్య, మూరుకొండయ్య, సింగం చెట్టి నాగరాజు, మారుకొండయ్య, బండి పాపయ్య, కోడెకుల అంకయ్య, వెంపులూరి పోలయ్య, జి. శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అభివృద్ధికి సహకరిస్తాం



వాకాడు, జూన్ 10, ప్రభాతవార్త

గతంలో టిడిపిని దూరంగా పెట్టలేదని, ప్రజల అభివృద్ధికి సమన్వయంతో పార్టీలకు అతీతంగా కలిసి పనిచేశామని, అదే విధంగా మీరు సహకరిస్తే వైసిపి మండల పార్టీ సహకరిస్తుందని వైకాపా సీనియర్ పార్టీ నాయకులు కొడవలూరు దామోదర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వాకాడులో వైసిపి మండల కమిటీ నాయకుల సమావేశంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో ఎంతో అభివృద్ధి చేశామని, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారం చేపట్టిన మండల టిడిపి నేతలు కక్షలు మాని అభివృద్ధి వైపు అడుగులు వేస్తే వారి వెనకాల నడిచేందుకు కూడా సిద్ధంగానే ఉన్నామని వైసిపి నాయకులు దామోదర్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో గెలుపొందడం, ఓడిపోవడం సహజమని అన్నారు. ఈ సమావేశంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి, దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెంకటరమణయ్య, ఎంపిటిసి కృష్ణారెడ్డి, సర్పంచులు మధుసూధన్ రెడ్డి, నాగరాజు కిషోర్ కుమార్, సుధాకర్ నాయుడు, మధుసూధన్ రెడ్డి, మహేంద్ర, శ్రీధర్ రెడ్డి, వాకాటి రవికుమార్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## శిరసనంబేటిని సన్మానించిన ధాన్యం వ్యాపారులు



నాయుడుపేట, జూన్ 10 ప్రభాతవార్త

సూళ్లూరుపేట కూటమి అభ్యర్థిని నెలవల విజయశ్రీ గెలుపులో ముఖ్య పాత్ర పోషించిన నాయుడుపేట మాజీ ఎఎంసీ ఛైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డిని ధాన్యం కాన్వాసింగ్ ఏజెంట్లు ఘనంగా సన్మానించి సత్కరించారు. నాయుడుపేటలోని విజయభాస్కర్‌రెడ్డి స్వగృహంలో ఆయన్ను కలిసిన ధాన్యం కాన్వాసింగ్ యజమానులు పూలమాల వేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌నాయుడు, తిరుమలనాయుడు, దాసరి కృష్ణమనాయుడు, దాసరి రమేష్‌నాయుడు, కొణిదల హరినాయుడు, కిరణ్‌నాయుడు, ముప్పాళ్ల వెంకటరత్నంనాయుడు, ముప్పాళ్ల ప్రసాద్‌నాయుడు, కొణిదల ప్రసాద్‌నాయుడు, బి.బాలచంద్రరాజు, షేక్ రషీద్, ఎం.మధునాయుడు, ఎస్.విజయకుమార్‌నాయుడు, మల్లికార్జునరెడ్డి, కిలారి శ్రీనివాసులునాయుడు, కృష్ణమనాయుడు, విజయనాయుడు, బాబు, రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణ జన్మదిన వేడుకలు

తడ, జూన్ 10 ప్రభాతవార్త

సుప్రసిద్ధ సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధించిన నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు, జాలర్ల సంఘం అభిమానులు ఘనంగా నిర్వహించారు. సోమవారం తడ మండలం వాటంబేడుకుప్పంలో మాజీ జడ్పిటిసి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మన్ శ్రీధర్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. బాలకృష్ణ వీరాభిమానులైన పలువురు జాలర్లు వివిధ గ్రామాల నుంచి తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, జయపాల్, ఏకాంబరం, పరమన్ తదితరులు పాల్గొన్నారు.

## మోటార్‌బైక్ అపహరణ కేసులో ముగ్గురి అరెస్ట్

తడ, జూన్ 10 ప్రభాతవార్త

తడ మండలం మాంబట్టు అపాచీ పరిశ్రమ వెనుక ఇటీవల కత్తులతో బెదిరించి మోటార్‌బైక్‌ను అపహరించిన కేసులో నిందితులను పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. వరదయ్యపాలెం మండలం పులివెల్లం గ్రామానికి చెందిన కార్మికుని వద్ద ఈ మోటార్‌బైక్‌ను అపహరించారు. సోమవారం పట్టుబడిన నిందితులలో తడ మండలం వెండ్లూరుపాడుకి చెందిన బూరగ తేజ, సూళ్లూరుపేట కావలివీధికి చెందిన వరుణ్ ముఖేష్, సూళ్లూరుకి చెందిన దినేష్‌లు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులు ముగ్గురు దాదాపు ఒకే వయస్సుకు చెందిన యువకులు. వీరిని విచారించి మరిన్ని కేసుల ఆరా తీయడానికి పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

## నెలవల విజయశ్రీకి శుభాకాంక్షలు తెలిపిన వ్యవసాయశాఖ



నాయుడుపేట, జూన్ 10 ప్రభాతవార్త

నాయుడుపేట సబ్ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న వ్యవసా యశాఖ అధికారులు సోమవారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. నాయుడుపేట ఎడిఎ సుచేంద్ర ప్రసాద్‌తో పాటు కోట ఎఒ నిరంజన్ కుమార్, పెళ్లకూరు వ్యవసాయాధికారి ప్రవీణ, వాకాడు వ్యవసాయాధికారి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నెలవల విజయశ్రీకి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.

## పెళ్లకూరు మండల టిడిపి అధ్యక్షుడికి ఘనసన్మానం



నాయుడుపేట (పెళ్లకూరు), జూన్ 10 ప్రభాతవార్త

పెళ్లకూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో సోమవారం మండల పార్టీ అధ్యక్షుడు సంచి కృష్ణయ్యకు సన్మాన కార్యక్రమం నిర్వహిం చారు. ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, ఎఎంసి మాజీ ఛైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి, తిరుమూరు సుధాకర్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మండలంలో గత మూడేళ్ల క్రితం నుంచి సంచి కృష్ణయ్య పార్టీ బాధ్యతలు చేపట్టి రాత్రింబవళ్లు కష్టపడి పనిచేసి పూర్వ వైభవం తీసుకొచ్చారని తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన సంచి కృష్ణయ్యతో పాటు ఆయన సతీమణి లలితమ్మను గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పేరం మధునాయుడు, నెలవల రాజేష్, 786 రఫీ, సుధీర్‌రెడ్డి, అవదానం సుధీర్, ఓజిలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు విజయకుమార్‌నాయుడు, వట్టికుండల శేఖర్‌నాయుడు, దామర్ల ప్రసాద్‌నాయుడు, హరినాయుడు, యుగంధర్, కెవి నాయుడు, ఎస్సీసెల్ అధ్యక్షులు కన్నలి వాసు, పునబాక బెన్ని, డిఎస్ మణి, ప్రసాద్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## సచివాలయాల్లో సేవలు మెరుగుపరచండి



శ్రీకాళహస్తి, జూన్ 10 ప్రభాతవార్త : పట్టణంలోని 9వ వార్డు సచివాలయ పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. వార్డు మాజీ కౌన్సిలర్ శెంజిగరం సుప్రజ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా సచివాలయంలో దుమ్ముధూళి పేరుకుపోయి ఉండడ ంతో పాటు సచివాలయం ముందు పేడ దిబ్బలు ఉన్నా కనీసం పారి శుధ్య కార్మికుల తో కూడా శుభ్రం చేయడకుండా ఉండడం చూసిన మాజీ కౌన్సిలర్ పారిశుధ్యంపై కూడా శ్రద్ద పెట్టాలన్నారు. అనంతరం మాజీ కౌన్సిలర్ సుప్రజను సచివాలయ సిబ్బంది దుశ్శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో తస్లీం, సుజాత, సురేఖ, మునీంద్ర, బాలాజీ, అశోక్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర కార్యదర్శి పుట్టినరోజు వేడుకలు



శ్రీకాళహస్తి, జూన్ 10 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ రాష్ట్ర సాంస్కృతిక కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు సుబ్రమణ్యం (బుజ్జి) పుట్టినరోజు వేడుకలను సోమవారం పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణుల మధ్య పుట్టినరోజు వేడుకలను నిర్వహించుకున్నారు. రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి పూడిదశరధాచారి, పార్లమెంటు అధికార ప్రతినిధి రంగినేని చెంచయ్యనాయుడు, పార్లమెంటు ఎస్టీసెల్ అధ్యక్షుడు మాసారపుసుబ్బయ్య, రాష్ట్ర బిసి విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావు, బి.రేణుకాదేవి, పట్టణ మహిళ అధ్యక్షురాలు సుమతి, గాండ్ల రామచంద్రయ్య, ఎస్సీ సెల్ చుక్కల రమేష్, బాలాజీ,మునిరాజయాదవ్, టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి చింతగింజల సునీల్, ఐటిడిపి బాలాజీ, పట్టన ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రంకిషోర్, మణి, శివ, ముజీబ్, వేణురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి రాజేంద్రుడుకు ఆహ్వానం



తొట్టంబేడు, జూన్ 10 ప్రభాతవార్త : ఎస్వీపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖాధ్యక్షులుగా పనిచేస్తున్న సంక్రాంతి రాజేంద్రుడుకు మైసూరు యూనివర్సిటీ ఛైర్మన్ మరియు డీన్ ఆచార్య ఎం.రామనాథం నాయుడు బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఇన్ తెలుగులో అవకాశం కల్పించారు. ఇతర రాష్ట్ర యూనివర్సిటీల్లో మరియు కళాశాలలో తిరుపతి జిల్లా తరపున విద్యారంగంలో పిలుపు అందుకు న్నందుకు ప్రిన్సిపల్ ఎం.శ్రీలత, వర్మ, బాపనయ్య, పరంధామయ్య, సునీత, సాయి వెంకటేష్, రమేష్, రుద్రమదేవి, సుభాషిణి, మునెయ్య, సుధీర్ అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## నారా లోకేష్‌ను కలసిన కన్నలి ప్రతాప్‌రెడ్డి



తొట్టంబేడు, జూన్ 10 ప్రభాతవార్త : తొట్టంబేడు మండల తెలుగుదేశంపార్టీ నాయకుడు కన్నలి ప్రతాప్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి ఎంఎల్‌ఏ నారాలోకేష్‌ను సోమవారం మంగళగిరిలోని పార్టీ కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలసి శ్రీకాళ హస్తీశ్వరుని తీర్థప్రసా దాలను అందించి సత్కరిం చారు. ఈసందర్భంగా నారాలోకేష్ మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో బొజ్జలసుధీర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించిన కార్యకర్తలు, నాయకులకు అభినందనలు తెలిపారు. పండుగ వాతావరణంలో "ప్రమాణ స్వీకారం"

## బొజ్జల వీరాభిమానులు రక్తదానం




ఏర్పేడు, జూన్10, ప్రభాతవార్త; మండల కేంద్రమైన ఏర్పేడు గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు కాయల అమర్నాథ్, గ్రామ కమిటీ అధ్యక్షులు నిరంజన్ బాబు తిరుపతి లోని ఎన్టీఆర్ రక్తదాన శిబిరంలో సోమవారం రక్తదానం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి, బీజేపి, జనసేన ఉమ్మడి అభ్యర్ధి బొజ్జల సుధీర్‌రెడ్డి అఖండ మెజార్టీతో విజయం సాధించిన కారణంగా రక్తదానం చేయడం జరిగిందని, అదేవిదంగా ఆయన ప్రజలకు ఎళ్లవేళల సుపరిపాలన అందించే విదంగా కోరుతున్నట్లు వారు పేర్కొన్నారు.

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రతి ఒక్కరి భాధ్యత



ఏర్పేడు,జూన్10 ప్రభాతవార్త; అంతర్జాతీయ బాలల హక్కుల వ్యతిరేక చట్టం దినోత్సవం సందర్భంగా సోమవారం క్రైసంస్థ బెంగుళూరు వారి పిలుపు మేరకు ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని చిందేపల్లి, కుమ్మరిమిట్ట, అంజిమేడు, శివగిరి కాలనీ, చెల్లూరు, గోవిందవరం గ్రామాల్లో పిల్లలచేత బొమ్మలు గీయించడం, పిల్లలకు పెద్దలకు బాల కార్మిక వ్యవస్థపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ప్రగతి మండల కోఆర్డినేటర్ శిరీష, సుబాస్ చంద్రయ్య మాట్లాడుతూ పేదరికం, నిరక్షరాస్యత చదువుయొక్క ప్రాముఖ్యతను గుర్తించక పోవడం లాంటి కారణాలతో చాలా మంది చిన్నారులు చదువుకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. కుటుంబాలలో ఆర్థిక పరిస్థితులు బాగాలేవని పిల్లల్ని కూలీ పనులకు తీసుకెళ్తున్నారు. చిన్నారులో పనులు చేయించడం నేరమని తెలిసినా ఎవరూ పట్టించుకోవడం లేదు. చట్టాలు కఠినంగా ఉన్నా అన్ని చోట్లా ఇది అమలు కావటం లేదు. ఈసమస్యలు పరిష్కరించాలన్న పిలుపుతో ఏటా జూన్ 12వ తేదిన ప్రపంచ బాల కార్మిక వ్యతిరేఖ దినోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు. గోడ పత్రికల ఆవిష్కరణ, కరపత్రాలు పంపిణీ, అవగాహన ర్యాలీలు, ప్రభుత్వ అధికారుల సమన్వయంతో బాల కార్మికులను గుర్తించి సన్మానించడం లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 18సంవత్సరాల లోపు పిల్లలను ఎవరు పనికి పెట్టుకోరాదని అలా ఎవరైనా పిల్లలను పనికి పెట్టుకున్నట్లైతే వారిపై బాల కార్మిక చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో వెంకటేష్, సురేష్, రాజేశ్వరి, సుమలత, అంగన్వాడీ టీచర్ భారతి పాల్గొన్నారు.

## సమర్ధుడుకే చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు పట్టం

**-టిడిపి ప్రచార కార్యధర్శి దొడ్ల కరుణాకర్‌రెడ్డి**



తిరుపతిరూరల్, జూన్ 10 ప్రభాతవార్త: చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు సమర్ధత, నిబద్దత, నాయకత్వ లక్షణాలు మెండుగా ఉన్న పులివర్తి నానిని ఎమ్మెల్యే గా ఎంచుకున్నారని టిడిపి ప్రచార కార్యధర్శి దొడ్ల కరుణాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిని కరుణకర్‌రెడ్డి ఘనంగా దుశ్శాలవతో సన్మానించారు, ఒకరికి ఒకరు స్వీట్స్ తినిపించుకుని ఆనందాన్ని పంచుకున్నారు. చంద్రగిరి కోటపై 30 సంవత్సరాలు తర్వాత జెండా ఎగురవేసిన ఘనత పులివర్తి నానికే దక్కుతుందన్నారు. వైసిపి నాయకులు అరాచకాలకు, దౌర్జన్యాలకు విసిగి వేజారిపై ఉన్నారని, ఓటు అనే ఆయుధం ద్వారా తమ ఆక్రోశాన్ని వెలగగ్గారని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు మంచిరోజులు వచ్చాయని ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. పులివర్తి నాని నాయకత్వంలో ప్రజలు సుభిక్షంగా ఉంటారని, అభివృద్ధి పథంలో చంద్రగిరి అభివృద్ది చెందుతుందని తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలసిన సుధీర్



తొట్టంబేడు, జూన్ 10 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరజ్‌కుమార్‌ప్రసాద్‌ను శ్రీకాళహస్తి ఎంఎల్‌ఏ బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి శివయ్య తీర్థప్రసాదాలు అందించి దుశ్శాలువతో సత్కరించారు. ఈసందర్భంగా రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు.

## ప్రత్యేక ఆహ్వానితురాలు రాజీనామా



శ్రీకాళహస్తి, జూన్ 10 ప్రభాతవార్త : రాష్ట్ర ఎన్నికల ఫలితాలను గౌరవిస్తూ ఎన్నికల ఫలితాల తీర్పును గౌరవిస్తూ శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలిగా నియమించిన కాపులూరి మీనాక్షి రాజీమానా చేశారు. ఈ సందర్భంగా రాజీమానా పత్రాన్ని ఇఓ ఎస్‌వి.నాగేశ్వరరావుకు సమర్పించారు.

## రాజులు క్షాత్ర ధర్మం పాటించాలి : అమెరికా వైద్యులు భరద్వాజ్ రాజు



తిరుపతి హెల్త్, జూన్ 10 ప్రభాతవార్త : సమ సమాజ స్థాపనకు, ధర్మం నాలుగు పాదాలపై నడిచేందుకు క్షత్రియ రాజులు క్షేత్ర స్థాయిలో క్షాత్రధర్మం పాటించాలని అమెరికాకు చెందిన వైద్యులు భరద్వాజ్ రాజు పేర్కొన్నారు. ఆయనను తిరుపతికి చెందిన క్షత్రియ పెద్దలు ఘనంగా సన్మానించారు. టిడిపి క్షత్రియ పెద్దలు ఘనంగా సన్మానించారు. టిటిడి క్షత్రియ ఉద్యోగుల సంఘం వ్యవస్థాపకులు రుక్మాంగదరాజు, గురుప్రసాద్ రాజుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయనను రాజు క్షేత్రాణి ఐక్యవేదిక అధ్యక్షులు రుద్రరాజు శ్రీదేవి రాజు కన్వీనర్ గుండమడుగు వసంత ఎస్‌టిఆర్‌ఎఫ్ రీజనల్ కోఆర్డిఏటర్ గుండ్రాజు సుకుమార్ రాజు కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ దాసరాజు ప్రసాదరాజు గోవిందరాజులు కామరాజు రుద్రరాజు సంపూర్ణమ్మ, రిటైర్డ్ ఆర్మీ శంకర్ రాజు చంద్రశేఖర్ రాజు తదితరులు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా భరద్వాజ్ రాజు మాట్లాడుతూ యుగయుగాలుగా క్షత్రియ రాజులు తమ తమ క్షాత్ర ధర్మంతో పరిపాలన కొనసాగించి ప్రజాసంక్షేమం కోసం నిరంతరం పనిచేశారని గుర్తు చేశారు. సమ సమాజ స్థాపన కోసం తమ ఆస్తులను పోగొట్టుకోవడమే కాక ప్రాణాలను సైతం లెక్క చేయక యుద్ద సమయాలలో రాజనీతిని పాటించి చరిత్రలో నిలిచిపోయారన్నారు. నేటి సమాజంలో ప్రస్తుత క్షత్రియ రాజులు అకుంఠిత దీక్షతో క్షాత్ర ధర్మాన్ని పాటిస్తూ న్యాయబద్ధంగా ముందుకెళ్లాలన్నారు. వీరితో పాటు సీనియర్ పాత్రికేయులు శివరాజు, పరమానంద రాజు, బెంగళూరుకు చెందిన సరిత, స్థానిక మహిళామణులు స్వప్న, కీర్తన సాయి, పద్మజ, జీవిత, ప్రవీణ, వాణి, భార్గవి, అంజి, వేణు రాజు, గుంటమడుగు వివిఎస్ రాజులు పాల్గొన్నారు.

## మండల కో-ఆప్షన్ మెంబర్ పదవికి రాజీనామా



నారాయణవనం, జూన్ 10 ప్రభాతవార్త :నారాయణవనం మండల పరిషత్ కార్యాలయంకు సంబందించి కో ఆప్షన్ మెంబర్ పదవీకి సోడా మణిరెడ్డి సోమవారం రాజీనామా చేసినట్టు ఎంపిడిఓ కృష్ణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా కో ఆప్షన్ మెంబర్ మాట్లాడుతూ తనకు అనారోగ్య సమస్య కారణంతో రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు. ఆయన రాజీనామాను ఆమోదిస్తున్నట్టు ఎంపిడిఓ తెలిపారు.

## రాష్ట్ర ముదిరాజ్ సంఘం డైరెక్టర్ పదవికి ధనంజయరెడ్డి రాజీనామా



కేవీబీ పురం, జూన్ 10 ప్రభాతవార్త: రాష్ట్ర ముదిరాజ్ సంఘం డైరెక్టర్ పదవికి తెరని ధనంజయరెడ్డి తన పదవికి సోమవారం సాయంత్రం భారత్ గ్యాస్ కంపెనీలో రాజీనామా చేశారు. ఈ సందర్భంగా తన రాజీనామా లేఖను ఆ సంఘం రాష్ట్ర ఛైర్మన్‌కు పంపించారు. ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ముదిరాజ్ సంఘంకు సేవలు అందించడానికి నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతాభి వందనాలు తెలిపారు. ఈ మా సంఘానికి ఎప్పుడు కూడా తనవంతు సహాయ సహకారాలు అందించేందుకు ముందు ఉంటానని ఆయన పేర్కొన్నారు. ఆ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేవీబీ పురంలో బీజేపీ ఉమ్మడి పార్టీ నేతలు సంబరాలు

కేవీబీ పురం, జూన్ 10 ప్రభాతవార్త: కేంద్ర ప్రధాన మంత్రి మూడవ సారి మోదీ ప్రమాణ స్వీకారం ఆదివారం చేసిన నేపథ్యంలో పార్టీ హై కమాండ్ ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా కేవీబీ పురం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు మునిశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ నేతలు, తెలుగుదేశం పార్టీ నేతలు, జనసేన పార్టీ నేతలు సంబరాలు నిర్వహించారు. అదే విధంగా రాష్ట్రంలో ఉమ్మడి పార్టీ గెలవడంతో చంద్రబాబు 12వ తేదీ ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో బీజేపీ నేతలు సంబరాలు నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేశారు. పార్టీ అధ్యక్షులు రామానుంజల నాయుడు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కనపర్తి గోపినాథ్‌రెడ్డి, బీసీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునస్వామి యాదవ్, ఉమ్మడి పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పవన్ ప్రభంజనంలో కనుమరుగైన వైసీపీ

కేవీబీ పురం, జూన్ 10 ప్రభాతవార్త: పవన్‌కల్యాణ్ ప్రభంజనంలో వైసీపీ పార్టీకి కనీస డిపాజిట్లు కూడా రాక గల్లంతైందని కేవీబీ పురం మండల జనసేన ఉపాధ్యక్షుడు, సత్యవేడు నియోజకవర్గ బలిజ సేన సంక్షేమ సంఘం అధ్యక్షుడు పొన్నపాల మోహన్ అన్నారు. ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు అభివృద్ధి సంక్షేమం భావితరాల భవిష్యత్ కొరకు జనసేన, టీడీపీ, భారతీయ జనతా పార్టీ కూటమికి అత్యంత భారీ విజయాన్ని అందించారని ఆయన తెలిపారు. అలాగే జనసేన పార్టీ పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెంట్ స్థానాల్లో భారీ విజయాన్ని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు, జనసేన, బీజేపీ, తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## పుత్తూరు లారీ డ్రైవర్ యూనియన్ నూతన ఎంపిక

పుత్తూరురూరల్, జూన్ 10 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో పుత్తూరు లారీ డ్రైవర్ యూనియన్ జనరల్ బాడీ అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షులుగా ఎం.ప్రశాంత్, ఉపాధ్యక్షులుగా వి.వేలు, రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా ఎం.కృష్ణయ్య, సహాయ కార్యదర్శులుగా మనోహర్, మోహన్‌బాబు, కోశాధికారి శివశంకర్, వరప్రసాద్, కమిటీ సభ్యులు, సూర్య, అశోక్, సురేష్, విజయ్‌లను ఎన్నుకున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి వెంకటేష్ తెలిపారు.

## ఎమ్మెల్యే పులివర్తి నానికి నోబెల్ టీచర్స్ శుభాకాంక్షలు



తిరుపతి విద్య, జూన్ 10 ప్రభాతవవార్త : చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నానిని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఎం. రెడ్డి, రమేష్ బాబు, టి. సురేష్ కుమార్, వి. జయ ప్రకాష్ నాయుడు, భాస్కర్ నాయుడులు ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసి దృశ్శాలువాలు కప్పి, పుష్పగుచ్చానందించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా నోబల్ టీచర్స్ అసోసియేషన్ వారు రాబోయే కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఆయన నేతృత్వంలో విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చి పూర్వవైభవాన్ని కల్పించాలని అలాగే గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 117ను రద్దు చేసి అలాగే తొందరగా డిఎస్సిని నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని ఎమ్మెల్యేకి విన్నవించారు. ఇందుకు ఎమ్మెల్యే నాని సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి వివరంగా తెలియజేస్తానని అన్నారని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ తెలిపారు.

## కబ్జాలకు పాల్పడితే ఖబడ్దార్ : తహాశీల్దార్ మారుతి



చంద్రగిరి, జూన్ 10 ప్రభాతవార్త: ప్రభుత్వ స్థలాలు, భూముల కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు ఖబడ్దార్ అంటూ తహాశీల్దార్ మారుతి హెచ్చరించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ఆయన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరి మండల వ్యాప్తంగా ఎక్కడైనా ప్రభుత్వ భూముల కబ్జాకు గురైనట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. గతంలో ఆక్రమించి వున్నా, కబ్జాలకు పాల్పడివున్నా వెంటనే ఖాళీచేసి వెళ్ళిపోవాలని తేల్చిచెప్పారు. నూకలగుంట వద్ద ఆక్రమణపై అధికారులను ఆరాతీశారు. ప్రభుత్వ స్థలాలు, భూముల ఆక్రమణలను తొలగించి వెంటనే నివేధిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

## 117 జీవోను వెంటనే రద్దు చేయాలి




తిరుపతి విద్య, జూన్ 10 ప్రభాతవార్త: నూతన ప్రభుత్వం కొలువు దీరిన వెంటనే వారు ఇచ్చిన హామీ మేరకు జీవో నెంబర్ 117ను వెంటనే రద్దు చేసి మెగా డిఎస్సి నోటిఫికేషన్ ఇవ్వాలని ఆపస్ రాష్ట్ర అధ్యక్షులు శవన్నగారి బాలాజీ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం తిరుపతి జిల్లా శాఖ అభ్యాస వర్గ సమావేశం స్థానిక బైరాగిపట్టెడలోని వెంకటకృప నిలయం (సంఘ కార్యాలయం) సమావేశ మందిరంలో జరుగగా కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిధి శవన్న గారి బాలాజీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో నూతనంగా ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న వారికి శుభాకంక్షలు తెలియజేస్తూ ప్రభుత్వ ఏర్పాటు అయిన వెంటనే ఇచ్చిన హామీ వరకు మెగా డిఎస్సి నిర్వహించాలని పాఠశాలకు గొడ్డలి పెట్టులా పరిణమించిన 117 జీఓను వెంటనే రద్దు చేసి తద్వారా ఏర్పడిన ఖాళీలను కూడా మెగా డిఎస్సిలో పొందుపరచి ఉద్యోగుల బకాయిలు విడుదల చేయాలని, మహిళా ఉపాధ్యాయుల కోసం ఇచ్చిన శిశు సంరక్షణ సెలవుల వాడకంలో విధించిన నిబంధనలలో సవరణ చేయాలని, పాఠశాల పనివేళలను గత ప్రభుత్వం మార్చిన నేపథ్యంలో ఈ విద్యా సంవత్సరం నుంచి పనివేళలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.30 వరకు జరిగేలా మార్పులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు చక్రపాణి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగరాజు, సాంబిరెడ్డి, జిల్లా సహాధ్యక్షులు డాక్టర్ దేవరాజులు, రాష్ట్ర నాయకులు సుభాష్, దివాకర్, మహిళా నాయకులు లత, సౌజన్య, కల్పన, నాయకులు, మీడియా కన్వీనర్ జగదీష్, దాము, మనోహర్, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి ఐఐటీ అకాడమీ విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌లో విజయకేతనం



P. GOKUL 46 RANK | G. NISCHAL 662 RANK | T. MANIDEEP REDDY 842 RANK

తిరుపతి విద్య, జూన్ 10 ప్రభాతవార్త : తిరుపతిలోని అమరావతి ఐఐటీ అకాడమీ ( బీవీకే గ్రూప్) విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌లో వివిధ కేటగిరిల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి విజయకేతనం ఎగురవేశారని చైర్మన్ బివి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులు పి. గోకుల్ 46వ ర్యాంకు, జి. నిశ్చల్ 662, టి. మణిదీప్ రెడ్డి 842, కె. ప్రేమజ 1429, షేకన హషిఫా 2178, ఆర్. ఆషి 2512, కె. దర్శిని 3559, ఎ. సందీశ్వర్ రెడ్డి 3780, కె. రుషిత 5603, ఎన్. కారుణ్యకీర్తి 7219, పి. తారకరామ్ 12977 ర్యాంకులు సాధించారని తెలిపారు. అనంతరం ఇంత ఉన్నత స్థానం సాధించడం ఎంతో ముదావహం అని ఈ విజయాలు సాధించడానికి దోహదపడిన అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి, విద్యార్థుల తల్లిదండ్రులకు కళాశాల చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ పార్థివ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్‌డిఏ విజయం పట్ల యుఎస్‌ఏలో హర్షాతిరేకాలు



చంద్రగిరి, జూన్ 10 ప్రభాతవార్త: గ్రేటర్ మాడిసన్ ఏరియా తెలుగు అసోసియేషన్ (జిమాత) ఆధ్వర్య ంలో ఎన్‌డిఎ విజయం పట్ల సంబరాలు జరుపుకున్నట్లు టిడిపి మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షులు లంకెళ్ళ లలిత శ్రీరాములు తెలిపారు. భారత దేశంలో ఎన్‌డిఏ ప్రభుత్వ ఏర్పాటు, ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అద్భుత విజయం సాధించడం పట్ల గ్రేటర్ మాడిసన్‌లో (యుఎస్ఏ) తెలుగు వ్యాపారవేత్తలంతా కలసి సంబరాలు జరుపుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడి కూటమికి పట్టం కట్టడం శుభపరిణామమని అన్నారు. ఖండాంతరాలను దాటుకుని దేశానికి చేరుకుని తమ ఓటు వేయడం పట్ల వారంతా సంతోషాన్ని వ్యక్తం చేశారు. వచ్చే 5 ఏళ్ళలో కూటమి ఆధ్వర్యంలో పాలనాపరమైన సముచిత నిర్ణయాలతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధించగలదని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బద్రి లంకెళ్ళ, పాణి పాలేటీ, రఘు ఉల్‌పాల్, రాజు ఇందుకూరి, ఎంఎస్.రావు, అనిల్ గాలి, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరి బైపాస్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి

చంద్రగిరి, జూన్ 10 ప్రభాతవార్త: స్థానిక బైపాస్ రోడ్ నాగాలమ్మ సర్కిల్ సమీపంలో సోమవారం గుర్తు తెలియని వ్యక్తి (55) మృతి చెందిపడివున్నాడు. దీనిపై సమాచారం అందుకున్న ఏఎస్ఐ సుధాకర్ సంఘటనా స్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుడు నిలువు గీతలు ఫుల్ షర్టు, గీతలు లుంగీ ధరించివున్నాడు. ఈ వ్యక్తికి సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే పోలీసులకు తెలియజేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో ఎవరైనా మీ కుటుంబ సభ్యులు కనిపించకుండా పోయినట్లయితే పోలీసులను సంప్రదించాలని కోరారు.

## టిటిడి సిపిఆర్ఓ డాక్టర్ రవికి శుభాకాంక్షలు



తిరుపతి,జూన్ 10ప్రభాతవార్త: టిటిడి సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవిని ఎస్‌భారత్ ఆన్‌లైన్ టిక్కెట్స్, సర్వీసెస్ అధినేత ఎస్.వెంకటకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. డాక్టర్ రవి జన్మదినం సందర్భంగా సోమవారం మధ్యాహ్నం టిటిడి పరిపాలన భవనంలోని ఆయన ఛాంబర్‌లో కలసి దుశ్శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. హిందూ ధార్మికసంస్థ టిటిడిలో ప్రజాసంబంధాల విభాగంలో సుదీర్ఘకాలం ఎంతో అనుభవంతో శ్రీవారి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయడంలో కీలకంగా వ్యవహరిస్తున్నారని వెంకటకృష్ణ అభినందించారు.

## తిరుపతిలో యువత పనితీరు అభినందనీయం

తిరుపతి,జూన్ 10ప్రభాతవార్త: : అందరి సహకారంతో, ఐక్యంగా కలసి పనిచేయడం వల్ల తిరుపతిలో కూటమి అభ్యర్థి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గెలుపు సాధ్యమైందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేశ్ అన్నారు. యువత టిడిపిపై నమ్మకంతో బాగా పనిచేశారని అభినందించారు. తిరుపతికి చెందిన యువనేత పాఠకం వెంకటేశ్ సోమవారం మధ్యాహ్నం ఉండవల్లిలో లోకేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. దుశ్శాలువ కప్పి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుపతిలో పార్టీకోసం పనిచేసిన ప్రతి ఒక్కరినీ గుర్తుపెట్టుకుని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.

## 4 నుంచి కార్యక్రమాలు...10న సమాచారం : ఔరా దేవస్థానం తీరు




శ్రీకాళహస్తి,జూన్ 10 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయం పని తీరు రోజు రోజుకు తీసికట్టుగా మారుతుంది. అధికారులు, సిబ్బంది,శాఖల మధ్య సమన్వయ లోపం కొట్టొచ్చినట్లు కనబడుతుంది. ఇందుకు నిదర్శనం పట్టణ పొలిమేరల్లోని బంగారమ్మ కాలనీలో వద్ద వెలసిన బంగారమ్మ ఆలయంలో జాతర కార్యక్రమాలు. ఇందులో స్థానిక శాసన సభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పేరు లేకుండా ఒక్క ఇఓ పేరుతోనే విడుదలైంది. దీనిని బట్టి దేవస్థానం నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుంది. జాతర పొంగళ్ళు ఈ నెల 4 నుంచి ప్రారంభమయ్యాయి. ఆ రోజు ఉదయం అంబళ్ళు జరిపారు. అలాగే ఈ నెల 7వ తేదీ కూడా అంబళ్ళు జరిపారు. 11న అమ్మవారికి అభిషేకాలు నిర్వహిస్తున్నారు.ఈ కరపత్రా లను మీడియాకు సోమవారం విడుదల చేసారు. ఈ నెల 11న అభిషేకం, 12న అభిషేకం సంబరాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాల్లో శాసనసభ్యుని పేరు లేదు.

**ఒక వేళ ముందుగానే ముద్రించి ఉంటే ...**

శ్రీకాళహస్తీశ్వరాలయం ఒక వేళ ఈ నెల 4కు ముందే కరపత్రాలను ముద్రించి ఉంటే శాసనసభ్యుడు పరిచయకార్యక్రమాల తరువాత అయినా వాటిని చెత్తబుట్ట దాఖలు చేసి కొత్తవి ముద్రించి ఉండాలి. అదేమి దేవస్థానంకు కొత్తకాదు. మరి అలాచేయలేదంటే దేవస్థానం నిర్లక్ష్యానికి నిదర్శనం కాదా?అని చర్చించు కుంటున్నారు. ఈ అంశం దేశం కార్యకర్తల్లో నలుగుతుంది. ఇప్పటికైనా దేవస్థానం అధికారులు ప్రోటోకాల్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. లేదంటే అభాసుపాల్లేయ్యే ప్రమాదం ఉంది.

**బంగారమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఇఓ:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న బంగారమ్మ ఆలయంలో నిర్వహించే జాతర ఏర్పాట్లను సోమవారం ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ వి నాగేశ్వరరావు పరిశీలించారు. పరిశీలనల్లో ఎఇఓ సతీష్‌మాలిక్ చిన్న ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య, ఇంజనీరింగ్ విభాగానికి చెందిన కిషోర్ తదితరులున్నారు. బంగారమ్మ ఆలయంలో ఈ నెల 11,12న జాతర సంబరాలు నిర్వహించనున్నారు. మంగళవారం ఉదయం 6 గంటలకు అమ్మవారికి అభిషేకాలు, తరువాత పూజా అలంకారం, గెరిగే పూజలు, అంబళ్ళు,మైలు ముగ్గు, పోతు రాజుముగ్గు, సాయంత్రం4గంటలకు పొంగళ్ళు, 12న ఉదయంయం అమ్మవారికి అభిషేకాలు, సాయంత్రం 4గంటలకు కుంభం, 6గంటలకు అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ మేరకు సోమవారం ఇఓ ఎస్‌వి నాగేశ్వరరావు ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేసారు.

## మృత్యుంజయ స్వామికి విశేష అభిషేకాలు

శ్రీకాళహస్తి, జూన్ 10 ప్రభాతవార్త: తిరుపతిజిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు. కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారంప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు.

**CHANGE OF NAME**

**Shaik Darbarsaheb,** (old Name) R/o, Chowtapalli Gunnikuntla, Sambepalle, Aannamayya DT AP. Have Changed My Name as **SHAIK SATTAR SAHEB** (New name), S/O SHAIK KAMAL SHAB

## టిడిపి సీనియర్ నేత సైకం జయచంద్రారెడ్డికి అభినందనల వెల్లువ



తిరుపతిరూరల్, జూన్ 10 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, రాష్ట్ర సివిల్ సప్లయ్స్ మాజీ చైర్మెన్ సైకం జయచంద్రారెడ్డిని చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు ఘనంగా సత్కరిస్తున్నారు. సోమవారం గంగుడుపల్లికి, చంద్రగిరికి చెందిన టిడిపి శ్రేణులు సైకం జయచంద్రారెడ్డిని ఘనంగా సన్మానించారు. చంద్రగిరి కోటపై 30 సంవత్సరాల తర్వాత జెండా ఎగురవేదయంలో ప్రధాన భూమిక పోషించిన సైకం జయచంద్రారెడ్డి, చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్నా సైకం అనుచరులు, అభిమానులే అని చెప్పవచ్చు. 2009లో ప్రజారాజ్యం పార్టీ తరపన పోటీ చేసి, ప్రత్యర్థులకు చెమటలు పట్టించిన సైకం జయచంద్రారెడ్డికి చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా పెద్దఎత్తున అనుచరులు, అభిమానులు ఉన్న విషయం తెల్సిందే. సార్వత్రిక ఎన్నికలలో చంద్రగిరి ఎమ్మెల్యేగా పులివర్తి నాని గెలుపుకు సైకం జయచంద్రారెడ్డి ఎనలేని కృషి చేసారని ఆయన అనుచరులు తెలిపారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందుతుందని సైకం తెలిపారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, శాంతియుత జీవనం గడపనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగుడుపల్లి మాజీ ఉప సర్పంచ్ నారాయణరెడ్డి, శ్రీధర్, వెంకటరెడ్డి, అప్పిరెడ్డి, నిరంజన్‌రెడ్డి, చంద్రగిరి మండల యూత్ పాల్గొన్నారు.

## పాలారు నదిలో ఈతకు దిగి యువకుడు మృతి

కుప్పం, జూన్ 10 ప్రభాతవార్త : బంధువుల ఇంటికి శుభకార్యానికి వచ్చిన ఓ యువకుడు ఈతకొట్టేందుకు పాలారు నదిలో దిగి మృతిచెందిన సంఘటన సోమవారం వెలుగు చూసింది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. బెంగళూరు నగరానికి చెందిన మోనేష్ (18) అనే యువకుడు కుప్పం మండలం గుట్టపల్లిలో ఉన్న తమ బంధువుల ఇంట్లో శుభకార్యానికి హాజరయ్యాడన్నారు. ఈ నేపథ్యంలో కంగుంది సమీపంలోని పాలారు నది వద్ద ఈత కొట్టేందుకు మోనేష్ వెళ్లి నీట మునిగి మృతి చెందాడన్నారు. అనంతరం మృతదేహాన్ని వెలికి తీసి బెంగళూరుకు తరలించారు. ఈ విషయంగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

## విద్యుత్ వెలుగుల్లో ప్రభుత్వ కార్యాలయాలు



శ్రీకాళహస్తి,జూన్ 10 ప్రభాతవార్త : శ్రీకాళహస్తిలోని ప్రభుత్వ కార్యాలయాలు విద్యుత్ వెలుగులతో జిగేలుమనిపిస్తుంది. ఈ నెల 12న ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేయనున్నారు. దాంతో ప్రభుత్వ కార్యాలయాలు ముస్తాబౌతున్నాయి. ఇప్పటికే దాదాపు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వైకాపా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఫోటోలను తొలగించారు. కానీ కొత్త ముఖ్యమంత్రి ఇంకా ప్రమాణ స్వీకారం చేయలేదు కాబట్టి ఫోటోలు ఏర్పాటు చేయలేదు. అయితే సోమవారం ప్రభుత్వ కార్యాలయాలపై ఎందుకు లైటింగ్ వెలుగులు ముస్తాబు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తిలోని ఆర్‌డిఓ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయంలు దేదీప్యమానంగా వెలిగిపోతున్నాయి. ప్రమాణ స్వీకారం సంబరాలు చోటు చేసుకున్నాయి. ఇక పార్టీ కార్యాకర్తలు కూడా జోష్‌లో ఉన్నారు. అప్పుడే పట్టణంలో ఫ్లేక్సీలు వెలుస్తున్నాయి. మొదటి ఫేక్సీగా పెండ్లిమండపం మీద ఆర్యవైశ్యులు ఏర్పాటు చేసారు. యువకులు పొట్టి రాజ,యువరాజ్ పేర వెలసినాయి. అలాగే కోనేరు వద్ద మరో ముస్లిం సొదరుడు ఫేక్సీని ఏర్పాటు చేసారు.

## గూడూరు-వెంకటగిరి రోడ్డు ప్రయాణం అంటేనే భయపడుతున్న ప్రజలు

బాలాయపల్లి, జూన్ 10 ప్రభాతవార్త : గూడూరు - వెంకటగిరి మార్గం ప్రయాణికులకు నరకం కనిపిస్తోంది. ఈ మార్గంలో ప్రయాణించాలంటేనే ప్రజలు భయాందోళన చేస్తున్నారు. అడుగడుగునా గుంటలు పడి ఉండడం వల్ల ద్విచక్రవాహనం పై వెళ్లడం కూడా కష్టంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. వెంకటగిరి నుండి గొల్లపల్లి వరకు ఈ రోడ్డు అద్వానంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రోడ్డు మరీ అధ్వానంగా మారింది. అరగంట ప్రయాణం గంటసేపు పడుతున్నట్లు ప్రయాణికులు వాపోతున్నారు. రోడ్డు అద్వానంగా ఉండడం వల్ల ఆర్టీసి బస్సులు ఆటోలు ధ్వంసం అవుతున్నట్లు డ్రైవర్లు వాపోతున్నారు. దాదాపు పది సంవత్సరాల నుండి ఈ రోడ్డు అద్వానంగా మారింది. కాంట్రాక్టర్ కొంత పని చేసి బిల్లులు రావడం లేదని పనులను ఆపివేశారు. గూడూరు వెంకటగిరి మార్గం అంటేనే వాహనాల వారు ప్రజలు భయాందోళన చేస్తున్నారు. టిడిపి ప్రభుత్వంలోనైనా ఈ రోడ్డును బాగు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

## మొక్కలు మానులైనా పరిష్కారం కాని 'రాణీపేట సత్రం' వివాదం

**ఏళ్ళు గడిచినా కోర్టు ల్లో దేవస్థానం ఆస్తుల వివాదాలు**



శ్రీకాళహస్తి,జూన్ 10 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయ ఆస్తులకు సంబంధించి దేవస్థానం జవాబుదారి తనం కొరవడింది. కోర్టుల్లో ఏళ్ళ తరబడి ఫైళ్ళు మగ్గుతున్నాయి. పాతికేళ్ళుగా కోర్టుల్లో కేసుల ఫైళ్ళు దుమ్ముపడుతుండగా వివాదాలకు సంబంధించిన ఆస్తులపై మొలిచిన మొక్కలు మానులైనా పట్టించుకోకుండా కోట్ల విలువ కల్గిన ఆస్తులు మరుగుదొడ్లుగా, మూత్రశాలలుగా మారి చివరకు ఇక్కడ విషపురుగులకు నిలయంగా మారి చుట్టుపక్కల నివాశస్థులు, వ్యాపారస్తులు భయభ్రాంతులౌతున్నారు. ఈ నేపథ్యంలో పట్టణ నడిబొడ్డులో గల నెహ్రూవీధిలోని 'రాణిపేట సత్రం' వివాదం. ఒక నాడు దూర ప్రాంతాల నుంచి వచ్చిన అతిధులకు ఆశ్రయం కల్పించిన 'రాణీపేట సత్రం' నేడు చీకటి గుహగా మారింది. ఈ భవనం మీద వివాదాలు ప్రారంభమైనపుడు మొలిచిన మొక్కలు నేడు మానులుగా మారాయి. కానీ కోర్టుల్లో వివాదం మాత్రం పరిష్కరింపబడలేదు.)

**రాణీపేట సత్రానికి మంచిరోజులు రావా?**

శ్రీకాళహస్తీశ్వరాలయం తన ఆస్తిగా పేర్కొన్న రాణీపేట సత్రానికి పట్టుకున్న నిర్లక్ష్యం జబ్బు,కోర్టు వివాదాలు పరిష్కరింపబడి మంచిరోజులు వస్తాయా? లేదా అని ఈ మార్గాన్న వెళ్ళె వారు చర్చించుకుంటున్నారు. పట్టణ నడిబొడ్డులోని నెహ్రూవీధిలో కోట్ల రూపాయల ఆస్తి రాణీపేట సత్రం. ఈ సత్రంకు సంబంధించిన వివాదాలు సుమారు పాతికేళ్ళుగా కోర్టు గడపలో మనుగడ సాగిస్తుంది. 2002లో అప్పటి దేవాదాయశాఖ సత్రాలన్ని పబ్లిక్ ప్రాపర్టి అని పుణ్యక్షేత్రాల్లో నిర్మించిన సత్రాలు ఈ ప్రాంతానికి వచ్చే భక్తులకు సదుపాయంగా నిర్మించినవని నిర్ధారించారు. ఈమేరకు ఆయా పుణ్యక్షేత్రాల్లోని సత్రాలను స్వాధీనం చేసుకోవాలని జీవో జారి చేసారు. ఈ మేరకు శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని పలు సత్రాలకు సంబంధించి దేవస్థానం స్వాధీనానికి చొరవ చూపింది. ఈ నేపథ్యంలో పట్టణంలోని నాలుగుమాడవీధుల్లో గల మఠాలు, సత్రాలకు సంబంధించి నిర్వాహకులు తమ రికార్డులను సమర్పించారు. కానీ నెహ్రూవీధిలోని రాణీపేట సత్రం, తేరువీధిలోని సంస్కృత పాఠశాల, టూరిస్టుబస్టాండుకు సమీపంలోని మఠం మాత్రం నిర్వాహకులుగా చెప్పబడుతున్న వారు వివరాలు, రికార్డులు స్వాధీనం చేయలేదు. దాంతో దేవస్థానం ఇవి దేవస్థానంకు సంబంధించినవిగా నిర్ధారించుకున్నారు.

**పవర్ ఆఫ్ ఆటార్నితో అమ్మకాలు:**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వెలసిన సత్రాలకు సంబంధించి ఓ వివిఓ సంస్కృతపాఠశాల, నెహ్రూ వీధిలోని రాణీ పేట సత్రానికి సంబంధించి 'పవర్ ఆఫ్ అటార్ని' అధారంగా అమ్మివేసారు. రెండిటిని ప్రైవేటు వ్యక్తులు కొనుగోలు చేసారు. ఇందులో రాణీపేట సత్రాన్ని పట్టణానికి చెందిన షరాబు వ్యాపారి తమ బంధువుల పేరుతో కొనుగోలుచేసారు. కానీ దేవస్థానం మాత్రం సత్రాలు అనేవి సేవాభావంతో ఏర్పాటు చేసినవి కాబట్టి తాము స్వాధీనం చేసుకుంటున్నట్లు ప్రకటించారు. కొనుగోలు చేసిన వారు స్థానిక,జిల్లా కోర్టులను ఆశ్రయించారు. కానీ అక్కడ ప్రైవేటు కొనుగోలు దారులకు చుక్కెదురైంది. దాంతో రాణీపేట సత్రం కొనుగోలు చేసిన వారు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ జడ్జి తీర్పు ఇస్తూ దేవాదాయశాఖ జిఓనే తప్పుడు విధానం అంటూ తీర్పు ఇచ్చారు. దాంతో2012లో దేవస్థానం, దేవాదాయశాఖలు కోర్టును ఆశ్రయించారు. సుమారు 14 సంవత్సరాలుగా సుప్రీంకోర్టులో దేవస్థానం ఆస్తుల వివాదం పరిష్కరింపబడలేదు.

## ఆర్అండ్‌బి నిర్లక్ష్యం: పురాతన కళాఖండానికి శాపం / రామసేతు వంతెనను పట్టించుకోని అధికారులు



శ్రీకాళహస్తి,జూన్ 10 ప్రభాతవార్త : శ్రీకాళహస్తిలో ప్రవహించే జీవనది స్వర్ణముఖి నదిపై బ్రిటిష్‌పాలకులు రామసేతు పేర వంతెనను నిర్మించారు. సుమారు వంద సంవత్సరాల పాటు ప్రజల అవసరాలను తీర్చిన వంతెన పర్యవేక్షణను ఆర్అండ్‌బిశాఖ నిర్వహించేది. 2005-07లో ఈ వంతెనపై ఒక స్పాన్ కుంగింది. దాంతో అప్పటి ఆర్అండ్‌బి శాఖ మంత్రి గల్లా అరుణమ్మ మరో వంతెనను మంజూరు చేసి నిర్మించారు. కొత్త వంతెన వచ్చిన తరువాత పాత వంతెనను ఆర్అండ్‌బి శాఖ నిర్లక్ష్యం చేసింది. అయితే వాడకం లేని వంతెనను మరమ్మత్తులు చేపట్టారు. మరి ఎవరి కోసం మరమ్మత్తులు చేసారో ఆర్అండ్‌బి శాఖకే ఎరుక. అయితే ఆర్నెల్ల క్రితం శ్రీకాళహస్తీశ్వరాలయ దేవస్థానం చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా దీనిని సుందరీకరణతో సేవలు ఉపయోగించుకుంటామని ప్రకటించారు. అలాంటి పురాతన కళాఖండానికి ఆర్అండ్‌బి శాఖ నిర్లక్ష్యం శాపంగా మారింది.

**రాడ్ ఏర్పాటు చేసారు! విరిగింది: పట్టించుకోలేదు:**

బ్రిటిష్ పాలకులు నిర్మించిన రామసేతు వంతెన దుస్థితికి చేరిందని దీనిపై భారీ వాహనాలు అనుమతించరాదని రోడ్డు కడ్డంగా భారీ ఇనుప రాడ్‌ను ఏర్పాటు చేసారు. అయితే ఈ భారీ రాడ్డును ఏ వాహనం ఢీకొందో ఏమో కాని సగానికి విరిగింది. అది వేలాడుతుంది. దీనివల్ల ఎప్పుడు ప్రమాదం ముంచుకొస్తుందో అంతుపట్టని పరిస్థితి చోటు చేసుకుంది.

**వన్‌వేగా ఉపయోగించుకోవచ్చు...**

శ్రీకాళహస్తి పట్టణంలోని రెండు వంతెనలు ఉన్నాయి. స్వర్ణముఖి నది పై ఉన్న రెండు వంతెనలు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అయితే 'పోలీసులు సమయస్ఫూర్తితో' అలోచించి వంతెనపై 'వన్‌వే ట్రాఫిక్‌ను' అమలు చేస్తే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. ప్రస్తుతం తిరుపతి నుంచి వచ్చే భక్తుల్ని పాత జయరామారావు పార్కు వద్ద దించుతున్నారు. ఇటు వైపు కార్మికుల అడ్డా. తిరుపతి వైపు వెళ్ళు బస్సులు వాహనాలు, ద్విచక్రవాహనాలు ఇక్కడ మలుపు తిరగాల్సి ఉంటుంది. ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే తిరుపతి వైపు వెళ్ళు వాహనాలను పాత వంతెన మీదుగా అనుమతిస్తే వన్ వే అమలు చేసినట్లు ఉంటుంది. కానీ ఎందుకో పాలకులు కానీ పోలీసులు కానీ ఆ దిశగా వ్యవహారించటం లేదు.

## ఖరీఫ్ సాగుకు సన్నద్ధం

కోట, జూన్ 10 ప్రభాతవార్త: ఖరీఫ్ సీజన్‌లో వివిధ పంటల సాగుకు సన్నద్ధం చేస్తున్నామని మండల వ్యవసాయాధికారి నిరంజన్‌కుమార్ తెలిపారు. కర్షకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాగుకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచామన్నారు. రైతులు దగ్గరలోని వ్యవసాయశాఖ సిబ్బందిని సంప్రదించి వారికి కావలసిన విత్తనాల కోసం నమోదు చేయించుకోవాలని సూచించారు. విత్తనాలు, ఎరువులకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే వాటిని తన దృష్టికి తీసుకురావాలని, పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సర్కారు మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యాచరణ చేపడతామని తెలిపారు. రైతులకు జీలగలు, పిల్లిపెసర, పచ్చిరొట్ట విత్తనాలు 50 శాతం రాయితీపై పంపిణీ చేస్తామని తెలిపారు.

## స్పేస్ సెంట్రల్ స్కూలు విద్యార్థుల కలయిక -సామాజిక సేవపై దృష్టి




శ్రీహరికోట (తడ), జూన్ 10 ప్రభాతవార్త: శ్రీహరికోట అంతరిక్ష ప్రయోగ కేంద్రంలోని స్పేస్ సెంట్రల్ స్కూలులో 1999లో చదివిన విద్యార్థులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జరిగిన రీ యూనియన్ సమావేశంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. సూళ్లూరుపేటలోని ఒక వృద్ధాశ్రమానికి వితరణ చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు షార్‌ను సందర్శించి అనంతరం తాము చేపట్టబోయే కార్యక్రమాల గురించి ప్రణాళికల గురించి చర్చించారు.

## గాంధీనగర్‌లో తాగునీటి సమస్యను పరిష్కరించండి

**పురపాలక కమిషనర్‌ను ఆదేశించిన ఎమ్మెల్యే సునీల్ కుమార్**



గూడూరు, జూన్ 10, ప్రభాతవార్త : గూడూరు పట్టణంలోని గాంధీనగర్‌లో గత ఐదు రోజులుగా పైప్ లైన్లు మరమ్మతులకు గురై తాగునీటి సమస్య నెలకొంది. గతంలో ఏర్పాటు చేసి వున్న బోర్లు కూడా మూడేళ్లుగా మరమ్మతులకు నోచుకోలేదు. ప్రజలు త్రాగునీటి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు గూడూరు ఎమ్మెల్యేగా పాశం సునీల్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే గాంధీ నగర్ ప్రశాంతి నగర్ ప్రాంతాలలో త్రాగునీటి సమస్య ను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. దీంతో మున్సిపల్ కమిషనర్ తన సిబ్బందితో సోమవారం గాంధీనగర్‌కు చేరుకొనిమరమ్మతులకు గురై ఉన్న పైప్ లైన్లు బోర్లును పరిశీలించారు. కమిషనర్ వెంట స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు రావూరు సురేంద్ర, ఉదయ్ కుమార్, అంకిరెడ్డి రమేష్ రెడ్డి, బూత్ కన్వీనర్ దానం శ్యాంబాబు వంశీ, మున్సిపల్ సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులులు పాల్గొన్నారు.

## ప్రసవ సమయంలో తల్లి మృతి - జిల్లా కలెక్టర్ స్పందించాలి

**ఆలస్యంగా సూళ్లూరుపేటలో వెలుగు చూసిన సంఘటన**

సత్యవేడు, జూన్ 10 ప్రభాతవార్త: మాత శిశు సంరక్షణకు ప్రభుత్వం పలు చర్యలు చేపట్టినప్పటికీ కొన్ని ప్రైవేటు ఆస్పత్రిల్లోని వైద్యుల నిర్లక్ష్యం వల్ల ప్రసవసమయాల్లో తల్లులు మృతి చెందుతున్నారు. సుళ్లూరుపేటలో ఇలాంటి సంఘటనే ఒకటి ఆలస్యంగా వెలుగు చూసింది. సత్యవేడు మండలం మల్లవారిపాళెం ప్రాంతానికి చెందిన భవాని అనే గర్భిణీ ప్రసవం కోసం సూళ్లూరుపేటలోని శిశురక్ష ఆస్పత్రికి వెళ్ళడం, అక్కడ ఆమె గత నెల 29న ప్రసవించింది. అయితే తల్లి భవాని ఓవర్ బ్లీడింగ్‌తో మృతి చెందిందని సమాచారం. ఆ క్లినిక్‌లోపని చేసే ఓ డాక్టర్ అర్హత లేకుండా తాను పిల్లల వైద్య విషయంలో ప్రత్యేక నిపుణుడు అని ప్రచారం చేసుకుంటున్నారని స్థానికులు అంటున్నారు. ఇతని విద్యా అర్హత విషయాలపై ఆరా తీసే దిక్కు లేదని పలువురు చెబుతున్నారు. ప్రసవ సమయాల్లో తల్లి మృతి చెందితే వెంటనే జిల్లా కలెక్టర్‌కు ఇతర అధికారులకు సమాచారం ఇవ్వాలి అలా కాకుండా ఈ ఘటనను బయటకు పోకుండా నగదు నోట్లతో సర్దేశారని సమాచారం. అక్కడ ప్రభుత్వాస్పత్రి వైద్య అధికారులు కూడా నిర్లక్ష్యంగా ఉండిపోయారని బాధిత బంధువులు మండి పడుతున్నారు.

## ముగిసిన శ్రీమాతమ్మ వారి బ్రహ్మోత్సవాలు

**భక్తిశ్రద్ధలతో అగ్నిగుండ ప్రవేశం**



తిరుపతి రూరల్, జూన్ 10 ప్రభాతవార్త: మండల పరిధిలోని కాలూరు, ఎస్.వి.కాలనీలో వెలసి యున్న శ్రీ మాతమ్మ వారి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం వైభవంగా ముగిశాయి. ఇందులో ఆదివారం ఉదయం 9 నుండి 12 గంటల వరకు అమ్మోరు ముగ్గు, మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 5 గంటల వరకు గోనికాటవరెడ్డి కథ, సాయంత్రం 4 గంటలకు అమ్మవారికి వివిధ రకాల సుగంధభరిత పుష్పాలతో అమ్మవారికి విశేష అలంకరణ, రాత్రి 7 గంటలకు భక్తిశ్రద్ధల నడుమ అమ్మవారి అగ్నిగుండ ప్రవేశంతో భక్తులు ఉపవాసదీక్షల నడుమ అగ్నిగుండ ప్రవేశం చేశారు. రాత్రి 9 గంటలకు విశేష అలంకృతులైన అమ్మవారు గ్రామవీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు మంగళహారతులిచ్చి, కర్పూర నాళీకేళనీరాజనాలర్పించి మ్రొక్కులు తీర్చుకున్నారు. సోమవారం వేకువజామున 4 గంటల నుండి 5 గంటల వరకు మహిళలు సంప్రదాయ వస్త్రధారణలతో పొంగళ్ళు పెట్టుకుని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. కె.చెంగయ్య, కె.వెంకటయ్య, డి.మురళి, కె.శ్రీహరి, పి.నాని, రాకేష్, సిద్దయ్య, కె.గోపి, తదితరులు పాల్గొన్నారు.

నిందితుని వెంటనే అరెస్టు చేయాలి

## పోలీస్ స్టేషన్ వద్ద హత్యకు గురైన బంధువుల ఆందోళన

వెంకటగిరి టౌన్, జూన్ 10 ప్రభాతవార్త: నిందితుని వెంటనే అరెస్టు చేయాలని హత్యకు గురైన విజయకుమార్ బంధువులు వెంకటగిరి పోలీస్ స్టేషన్ వద్ద నిరసన తెలిపారు. దాదాపు గంట సేపు న్యాయం జరగాలని హత్యకు గురైన విజయకుమార్ బంధువులు పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన చేశారు. విజయకుమార్ హత్య గురి కావడంతో కుటుంబ సభ్యులు అనాధలు అయ్యారని వాపోయారు. హత్య చేసిన నిందితుడు వెనకాల ఎవరి ప్రోద్బలం ఉందో తేల్చాలని నినాదాలు చేశారు. నిందితున్ని అరెస్ట్ చేసి న్యాయం చేస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో వారు వెను తిరిగారు.

## ఘనంగా సినీ హీరో బాలకృష్ణ జన్మదిన వేడుకులు



గూడూరు, జూన్ 10 ప్రభాతవార్త: నందమూరి బాలకృష్ణ 14వ ఏట సినీ రంగంలో ప్రవేశించి తెలుగు సినిమా రంగంలో తిరుగులేని కథానాయకుడిగా తండ్రికి తగ్గ తనయుడుగా కీర్తిగడించారని టిడిపి రాష్ట్ర సమన్వయ సంయుక్త కార్యదర్శి శీలం కిరణ్ కుమార్ తెలిపారు. గూడూరు టిడిపి కార్యాలయంలో నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం నాయకుడు ఔరంగ భాష ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న టిడిపి రాష్ట్ర నమన్వయ సంయుక్త కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, పట్టణ టిడిపి అధ్యక్షుడు పులిమి గూడూరు మండల టిడిపి అధ్యక్షుడు వెంకటేశ్వర్ల రాజు కేక్ కట్ చేసి బాలకృష్ణ అభిమానులు టిడిపి నాయకులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. హిందూపురం ఎమ్మెల్యే తెలుగు సినీ రంగ ప్రధాన కథానాయకుడు నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు గూడూరు పట్టణంలో ఆయన అభిమాన సంఘాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ క్రమంలో పట్టణ పరిధిలోని ఓం శ్రీ సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమం, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయంలో ఆశ్రయం పొందుతున్న వారికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విజయశ్రీ ఆధ్వర్యంలో బాలకృష్ణ జన్మదిన వేడుకలు

**- అగ్రహారపేటలో టిడిపి నేతల సంబరాలు**



నాయుడుపేట, జూన్ 10 ప్రభాతవార్త : సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో సోమవారం హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయుడుపేట పట్టణంలోని అగ్రహారపేటలో తెలుగుదేశం పార్టీ నాయకులు శిరసనంబేటి విజయ భాస్కర్‌రెడ్డి, టిడిపి నేత సుధాకర్‌రెడ్డిలతో కలిసి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం పార్టీ జెండాను ఆవిష్కరించారు. మాతమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బాలకృష్ణ జన్మదినం సందర్భంగా భారీ కేక్ కట్ చేసి మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ దంపతులతో పాటు కూటమి అభ్యర్థిని విజయం కోసం కృషి చేసిన టిడిపి యువ నాయకులు, నాయుడుపేట మున్సిపల్ వైస్ ఛైర్మన్ 786 రఫీ, టిడిపి యువ నాయకులు నెలవల రాజేష్‌లను సైతం ఘనంగా సన్మానించి సత్కరించారు.

## నారా భువనేశ్వరిని కలిసిన పులివర్తి నాని దంపతులు



తిరుపతిరూరల్, జూన్ 10 ప్రభాతవార్త: చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, ఆయన సతీమణి పులివర్తి సుధారెడ్డిలు సోమవారం విజయవాడలో నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఈనెల 12న రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్న విషయం తెల్సిందే. ఈ క్రమంలో పులివర్తి నాని దంపతులు ముందస్తుగా నారా భువనేశ్వరికి శుభాకాంక్షలు తెలిపారు.

## గొల్లపల్లిలో నాగులరాళ్ల విగ్రహాలు ధ్వంసం



కుప్పంరూరల్, జూన్ 10 ప్రభాతవార్త : మండలంలోని వసనాడు పంచాయతీ గొల్లపల్లి గ్రామంలో ఉన్న నాగులరాళ్ల విగ్రహాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. సోమవారం ఉదయం విగ్రహాల ధ్వంసాన్ని గ్రామస్తులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం పార్టీకి పంచాయతీలో మెజార్టీ అధికంగా వచ్చిందని దీన్ని జీర్ణించుకోలేక వైకాపా శ్రేణులై ఈ దారుణానికి ఒడిగట్టి ఉంటారని తెదేపా కార్యకర్తలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న అర్బన్ సిఐ రమణ, ఎస్సై సుబ్బారెడ్డిలు ధ్వంసమైన నాగుల విగ్రహాలను పరిశీలించారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పోలీసు శునకం 'బింధు' ఇక విధులకు సెలవు / -పదవీ విరమణ కార్యక్రమంలో బింధును సన్మానించిన ఎస్పీ



చిత్తూరు, జూన్ 10 ప్రభాతవార్త: పోలీసు శాఖలో 11 ఏళ్ళపాటు వివిధ కీలక కేసుల పరిస్కరించడంలో పోలీసు అధికారులకు సహకరించిన పోలీసు శునకం బింధు ఇకపై విధులకు సెలవు తీసుకుంది. డాగ్ స్కాడ్ విభాగం ఆవరణలో ఏఆర్ ఏఎస్పీ జి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసు శునకం బింధు పదవీ విరమణ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్పీ మణికంఠ చందోలు హాజరై బింధుకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో పలు కేసుల దర్యాప్తులో బింధు అందించిన సేవలు మరువరానిదన్నారు. పోలీసు శునకం బింధు 22 జనవరి 2013లో జన్మించింది. ఇది ల్యాబ్రాడార్ జాతి శునకం పోలీసు శునకం బిందు వివిపీ, వివిపీల కార్యక్రమాల్లో మెరుగ్గా సేవలందించింది. అలాగే ముఖ్యమైన దేవాలయాలైన కాణిపాకం, తిరుమల బ్రహ్మోత్సవాల సమయంలో సంఘ విద్రోహక చర్యల నిఆవరణ కోసం బాంధు సేవలను వినియోగించుకునేవారు. అలాగే పలు కీలక కేసుల యందు దీని సహకారం ఉపయోగకరంగా వుండేది. పోలీసు విధుల్లో భాగమైన ఎన్నికల్లో బిందు చురుగ్గా పాల్గొనింది. ఈశునకం తదనదైన శైలిలో పోలీసు శాఖలకు ఉన్నత సేవలను అందించింది. పోలీసు డ్యూటీ మీట్‌లో బింధు తన ప్రతిబను కనబరచి గోల్డ్ మెడల్‌ను సాధించింది. ఈకార్యక్రమంలో ఏఆర్ ఏఎస్పీ జి.నాగేశ్వరరావు, డీఎస్పీ మహబూబ్‌బాషా, ఆర్ఐ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.